


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 142 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 27 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :142 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 27 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kinakada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## ఎర్రకోటపై మువ్వన్నెల రెపరెపలు



వివరాలు 2లో..

### రిపబ్లిక్ డే పరేడ్ దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక

- గణతంత్ర దినోత్సవ పరేడ్ జాతీయ గర్వానికి నిదర్శనమని ప్రధాని మోదీ అన్నారు
- పరేడ్ మన ప్రజాస్వామ్య బలాన్ని, వారసత్వ సంపదను చాటిచెప్పిందని ప్రశంస
- వేడుకల అనంతరం సంప్రదాయాన్ని పక్కనపెట్టి కర్తవ్యపథ్‌లో నడిచిన ప్రధాని
- ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన మోదీకి ఘన స్వాగతం
- భారత భద్రతా వ్యవస్థల శక్తిసామర్థ్యాలు అద్భుతమని కొనియాడిన ప్రధాని

- రాష్ట్రపతి బగ్గీలో కర్తవ్యపథ్‌కు ద్రౌపది ముర్ము
- జాతీయ జెండానుఆవిష్కరించిన రాష్ట్రపతి
- 21 గన్ సెల్యూట్ గౌరవ వందనం
- ప్రత్యేక ఆకర్షణగా మోదీ తలపాగా





## కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి

- ఆత్మకూరులో నూతనంగా నిర్మించిన లూథరన్ చర్చిని ప్రారంభించిన మంత్రి
- దేవుడు పెట్టే పరీక్షలను జయించే శక్తిని కూడా ఇస్తాడని ఉద్బోధ
- కులమతాలకు అతీతంగా ఐక్యంగా పనిచేసి అభివృద్ధి సాధిద్దామన్న లోకేశ్
- కష్టాల్లో ఉన్న తోటివారికి అండగా నిలవాల్సిన బాధ్యత మనపై ఉందని వ్యాఖ్య

అందరూ ఐక్యంగా, కలిసికట్టుగా పనిచేస్తే మంగళగిరి నియోజకవర్గాన్ని దేశంలోనే ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకోవచ్చని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. సోమవారం నాడు మంగళగిరి పట్టణంలోని ఆత్మకూరులో ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘం

- మిగతా 2లో



## భారత్‌తో మాది చారిత్రక బంధం

### రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపిన ట్రంప్

- భారత రిపబ్లిక్ డే
- ప్రపంచంలోనే పురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్యాల మధ్య చారిత్రక బంధం ఉందన్న ట్రంప్
- భారతీయులకు విషెస్ చెప్పిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో
- ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళతామని వెల్లడి

- మిగతా 2లో



## భారత్, ఈయూ మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం..

### తగ్గనున్న కార్ల ధరలు!

- విజయవంతమైన భారత్ ప్రపంచానికి ఎంతో మేలు చేస్తుందన్న ఈయూ అధ్యక్షురాలు
- భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందానికి రంగం సిద్ధం
- ఈ ఒప్పందంతో 200 కోట్ల మందితో అతిపెద్ద మార్కెట్ ఏర్పాటు
- యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై సుంకాలు భారీగా తగ్గే అవకాశం

- మిగతా 2లో



## అమరావతిలో తొలిసారి గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన గవర్నర్

- భద్రతా దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించిన గవర్నర్
- అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రభుత్వం సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందన్న అబ్దుల్ నజీర్
- 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రణాళికలు అమలు చేస్తున్నామని వెల్లడి

చరిత్రలో తొలిసారి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో గణతంత్ర దిన వేడుకలను నిర్వహించారు. హైకోర్టు సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పరేడ్ మైదానంలో జరిగిన ఈ వేడుకలు ప్రభుత్వ ప్రతిష్ఠను చాటేలా సాగాయి. రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అధికారిక గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు మంత్రులు, అధికారులు హాజరయ్యారు. ఇండియన్ ఆర్మీ, సీఆర్‌పీఎఫ్, కర్నూల్ ఏపీఎస్పీ రెండో బెటాలియన్ సహా వివిధ భద్రతా దళాలు గవర్నర్‌కు గౌరవ వందనం అందించాయి.

వివరాలు 2లో..



## అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర వేడుకలు అద్భుతం



- ఈ వేడుకలు రాష్ట్ర భవిష్యత్ లక్ష్యాలకు అద్దం పట్టాయన్న పవన్
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో అమరావతి విశ్వనగరం అవుతుందని ఆకాంక్ష
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన ఉంటుందని హామీ

- మిగతా 2లో

## విజయవాడ లోక్ భవన్ లో 'ఎట్ హోం'... హాజరైన చంద్రబాబు, పవన్, లోకేశ్

- గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ ఆధ్వర్యంలో 'ఎట్ హోమ్'
- వివిధ రంగాల ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధులతో సందడిగా లోక్ భవన్
- ఆత్మీయ పలకరింపులతో ఆహ్లాదకరంగా సాగిన కార్యక్రమం
- కట్టుదిట్టమైన భద్రత నడుమ ఘనంగా ముగిసిన తేనీటి విందు

- మిగతా 2లో



## బీసీ కార్డు వాడినంత మాత్రాన అమాయకుడైపోతాడా?



### జోగి రమేశ్ పై వాసంశెట్టి ఫైర్

- కల్తీ మద్యం కేసులో బెయిల్ పై విడుదలైన జోగి రమేశ్
- ఏ ప్రమాణానికైనా సిద్ధమన్న రమేశ్
- అడ్డంగా దొరికిపోయి దొంగ ప్రమాణాలు చేస్తే ఎలాగన్న వాసంశెట్టి

- మిగతా 2లో



## చిన్నారి ప్రాణాలు తీసిన చైనా మాంజా

- కూకట్‌పల్లిలో మాంజా కారణంగా ఐదేళ్ల బాలిక మృతి
- ఇద్దరు కుమార్తెలతో ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఘటన
- బాలిక మెడకు చుట్టుకుని కిందపడి అక్కడికక్కడే మృతి

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# బహుముఖ ప్రజ్ఞాశాలి పోతుకూచి

పోతుకూచి సాంబశివరావు బహుముఖ ప్రజ్ఞాశాలి. పద్య వచన గేయ కవిగా, రచయితగా, న్యాయవాదిగా, అనువాదకునిగా, పత్రికా రచయితగా, నటునిగా, నాటక కర్తగా, లఘు కవితా ప్రక్రియ ప్రారంభకునిగా, సాహితీ సంస్థల వ్యవస్థాపక బాధ్యునిగా, మహా సభల నిర్వాహకునిగా, జర్నలిస్టుగా, సంపాదకునిగా…ఇలా చెప్పుకుంటూ పోతే…అసమాన ప్రతిభ కనబరిచి, బహుముఖీన, అగణిత సేవలు అందించిన ప్రతిభా శాలి ఆయన. తూర్పుగోదావరి జిల్లా, ఆలమూరు గ్రామంలో పోతుకూచి నరసింహమూర్తి, సూరమ్మ దంపతులకు 1927, జనవరి 27వ తేదీన జన్మించాడు. ప్రాథమిక విద్య కోటిపల్లి, ఆలమూరు గ్రామాలలో, ఉన్నత పాఠశాల విద్య రామచంద్ర పురంలో, కళాశాల విద్య కాకినాడలో చదివాడు. హైదరాబాదులో ఎల్.ఎల్.బి. చదివి న్యాయవాదిగా వృత్తిని కొనసాగించాడు. కథా రచయితగా దాదాపు 350 కథలు వ్రాశాడు. అయన కథలు ఆంధ్రపత్రిక, కిన్నెర, యువ, ఆంధ్రప్రభ, పుస్తకం, కృష్ణాపత్రిక, ఆంధ్రప్రదేశ్, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి, అనామిక, చిత్రగుప్త, భారతి, తెలుగు స్వతంత్ర మొదలైన పత్రికలలో ప్రచురింప బడ్డాయి. ఈ కథలు సాంబశివరావు కథలు (6 సంపుటాలు), శేఖరం కథలు, ఏడుప్రశ్నలు, కొత్త విలువల బ్రతుకు, పోతుకూచి కథలు, ఎదురు ప్రశ్నలు, నవకథంబం, మందారాలు, విక్రమ, వేదప్రియ, హైదరాబాదులో, బ్రతుకుల పతనం పేర్లతో పుస్తక రూపంలో వెలువడ్డాయి. అయన కథలు హిందీ, కన్నడ, తమిళ, రష్యన్, జర్మనీ, ఆంగ్ల భాషల్లోకి అనువదించ బడ్డాయి. ఇతని కథలపై చలం ప్రభావం కనిపిస్తుంది. అయన ఐదు నవలలు వ్రాశాడు. "అన్వేషణ" నవలకు మద్రాసు తెలుగు భాషాసమితి నిర్వహించిన పోటీలో ప్రథమ బహుమతి వచ్చింది. ఆధునికాంధ్రుల సాంఘిక జీవితాన్ని ఈ నవల చక్కగా చిత్రించింది. దీనిని మద్రాసు విశ్వవిద్యాలయం బి.ఎ.లో "ఉపవాచకం"గా నిర్ణయించింది. "ఉదయ కిరణాలు" నవల 1956లో ఆంధ్ర సచిత్రవార పత్రిక నడిపిన పోటీలో ప్రథమ బహుమతి గెలుచుకుంది. ఈ నవల 1967లో రష్యన్ భాషలోకి అనువదించ బడింది. ఏడురోజుల మజిలీ శృంగార రసప్రధానమైన నవల. చలమయ్య షష్టిపూర్తి, నీరజ ఆయన ఇతర నవలలు. పోతుకూచి సాంబశివరావు స్వయంగా నటుడు. నాటకకర్త కూడా. అయన వ్రాసిన హంతకులు నాటకం ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమిచే ఉత్తమ నాటకంగా ఎంపిక కాబడింది. "పల్లె కదిలింది" నాటకం ఆంధ్రదేశం నలుమూలలా ప్రదర్శించ బడింది. దొంగ-దొర, ఇదీ తంతు, ఏడు సున్నాలు, ప్రతి ధ్వనులు, పెళ్ళి పిలుపు, రెండు నాలికలు, అద్దెకొంపలో ఒక నెల, ఒన్ టూ త్రీ ఫోర్, ఏం ప్రేమలో ఏం గొడవలో, అంతరించే అంతరాలు, దీన్ దయాళ్‌గారి దేవుడిలో, సరిహద్దుల్లో, చుట్టాల రభస, అంత్య క్రియలు మొదలైనవి ఇతడు వ్రాసిన ప్రసిద్ధమైన నాటకాలు/నాటికలలో కొన్ని. ప్రతిధ్వనులు అనే నాటికల సంపుటి ప్రచురించాడు. పద్యకవిగా, వచనకవిగా, గేయకవిగా ప్రసిద్ధుడైనాడు. మొదటి పద్య రచన కాలేజీ పోటీలలో బహుమతి గెలుచుకొంది. రాసి-సిరా, అనురాగం - అను - రాగం, సామ్బశివానందలహరి, పోతుకూచీయం, శిఖరాలు, అగ్నినాదాలు, చైతన్య కిరణాలు మొదలైన కవితా సంపుటాలు పదికి పైగా వెలువరించాడు. అనేక కవితా సంకలనాల్లో, కవి సమ్మేళనాల్లో ఆయన పాల్గొన్నాడు. అనేక పత్రికల్లో కవితలు వెలువడ్డాయి. ఇతర భాషా సాహిత్య కవితలను తెలుగులోనికి అనువాదం చేశాడు. చుక్కలు అన్న నూతన "లఘు కవితా ప్రక్రియ"ను ప్రారంభించిన గొప్పతనం ఆయనదే. అనువాదకుడిగా గొప్ప కృషి చేశాడు.ఆలిండియా రేడియో నిర్వహించిన "జాతీయ కవి సమ్మేళనం", గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటైన కవి సమ్మేళనాలలోని ఆంగ్ల కవితలు, కొంకణి, కన్నడ, ఒరియా, మరాఠి, హిందీ, నేపాలీ కవితలు అనేకం తెలుగులోకి అనువదించాడు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన "ఆలిండియా అనువాదకుల వర్క్‌షాప్"లో ప్రముఖ పాత్ర వహించాడు. దక్షిణ భారత భాషలకు సంబంధించి సాహిత్య అకాడమీ నిర్వహించిన అనువాదకుల వర్క్‌షాప్‌లలో కూడా పోతుకూచి ప్రముఖంగా నిలిచాడు. అమెరికా రీజనల్ ఆఫీస్ (మద్రాస్) వారికి సంబంధించిన 'వాట్ డూ యు నో అబౌట్ లేబర్' అన్న పుస్తకాన్ని తెలుగులోనికి అనువాదం చేశాడు. నేషనల్ బుక్‌ట్రస్ట్ వారి ఆంగ్ల బాల సాహిత్యాన్ని ఎక్కువ శాతం మేరకు తెలుగు లోకి అనువాదం చేసిన ఘనత ఆయనదే. కన్నడ రచయిత సి.కె.నాగరాజారావు రాసిన ప్రముఖ కన్నడ నాటకం 'సంకోలు బసవన్న' కూడా ఆంధ్రీకరించాడు. హిందీ భాషలో భీమసేన్ నిర్మల్ వ్రాసిన 'హిందీకి- అచ్ఛీ- కహా నియా'కు అనువాదం వెలువరించాడు. వచన కవితా రీతులను అనువాదాలతో సహా 1977లో ప్రచురించాడు. సాంబశివరావు కార్యక్రమాల నిర్వాహకుని గా పేరు తెచ్చుకున్నాడు.

హైదరాబాదు సాహిత్య సంస్థ నిర్మాణ దక్షుడిగానే కాకుండా "నవ్య సాహితీ సమితి, ఆంధ్ర విశ్వసాహితి" అనే సంస్థలను నెల కొల్పాడు. "అఖిల భారత తెలుగు రచయితల మహాసభ"లను తొలిసారిగా 1960లో హైదరాబాదులో, 1963లో రాజమండ్రిలోన, 1967లో తిరుపతి, 1969,1971లలో తిరిగి హైదరాబాదులోను ఘనంగా నిర్వహించాడు. 1965లో ఆంధ్ర నాటక కళాపరిషత్తు ఉత్సవాలు హైదరాబాదులో నిర్వహించాడు. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంకు కార్యదర్శిగా పనిచేసి ఆసంస్థ వజ్రోత్సవాలు విజయ వంతంగా నడిపాడు. మొదటి ప్రపంచ తెలుగు మహాసభల నిర్వాహకులలో ఒకడిగా ఉన్నాడు. ఇతనికి ఇతర సాహిత్య సంస్థలతో సంబంధాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమి సభ్యుడిగా, ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడెమి సభ్యుడిగా, ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం సలహా సంఘ సభ్యుడిగా, ఆంధ్ర మహిళాసభ సాహిత్య నిర్వాహక మండలిలో సభ్యునిగా, కేంద్ర సాహిత్య అకాడెమి సలహా సంఘ సభ్యుడిగా సేవలను అందించాడు. 1959లో బరోడాలో జరిగిన అఖిల భారత రచయితల మహాసభలలో పాల్గొన్నాడు. 1961లో మద్రాసులో యునెస్కో ఏర్పాటు చేసిన సదస్సులో దక్షిణ భారతదేశం తరఫున పాల్గొన్నాడు. మారిషస్ దీవులలోని ఆంధ్రుల గురించి తెలుసు కోవడానికి, వారితో సాంస్కృతిక సంబంధాలను నెలకొల్పడానికి మారిషస్ సందర్శించాడు. సంపాదకునిగా, జర్నలిస్టుగా తనదైన ముద్ర వేశాడు. విశ్వరచన, విశ్వ, యూనిలిట్ మొదలైన పత్రికలను నడిపాడు. యువ కవులను, రచయితలను ప్రోత్సహించాడు. దక్కన్ క్రానికల్ ఆంగ్ల దినపత్రికలో 'ది తెలుగు వరల్డ్' అనే శీర్షికతో తెలుగు సంస్కృతి సాహిత్యాలపై అనేక వ్యాసాలు వ్రాశాడు. ఆంధ్రప్రతిక (దినపత్రిక) లో 'న్యాయం', 'చట్టం' గురించి సామాన్యులకు అర్థమయ్యేలా అందరికీ న్యాయం అనే శీర్షికతో పలు వ్యాసాలు వ్రాశాడు. ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమి ప్రచురించే నాట్యకళ మాస పత్రికకు సహాయ సంపాదకత్వం వహించాడు. ఏ.పి.టైమ్స్ ఆంగ్ల పత్రికలో దాదాపు సంవత్సరం పైగా వివిధ సాహిత్య విషయాలు, సభలు, సమావేశాలు గురించి రిపోర్టింగ్ చేశాడు. 'సిటిజన్స్ ఈవినింగ్' అనే పత్రిక ద్వారా వారం వారం జ్యోతిష ఫలితాలు ఆంగ్లంలో ప్రచురించాడు.

# విజయవాడ లోక్ భవన్ లో 'ఎట్ హోం'... హాజరైన చంద్రబాబు, పవన్, లోకేశ్

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ విజయవాడలోని లోక్ భవన్‌లో 'ఎట్ హోమ్' కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సాంప్రదాయ తేనీటి విందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తదితరులు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రాజ్యాంగ అధిపతులు, పరిపాలన, న్యాయవ్యవస్థకు చెందిన ప్రముఖులు ఒకేచోట చేరడంతో ఈ కార్యక్రమం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ఆయన అర్ధాంగి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమం ప్రారంభంలో పోలీస్ బ్యాండ్ బృందం జాతీయ గీతాన్ని ఆలపించగా, ఆహూతులందరూ గౌరవ వందనం సమర్పించారు. ఈ వేడుకలో శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, పలువురు రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.అనంతరం గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వేదికపై నుంచి కిందకు వచ్చి ఇతర అతిథులతో కలిసిపోయారు. స్వాతంత్ర్య సమరయోధులతో ప్రత్యేకంగా ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, పద్మ పురస్కార గ్రహీతలు, కళాకారులు, క్రీడాకారులతో ఆత్మీయంగా పలకరించారు. నేతల మధ్య సరదా సంభాషణలతో లోక్ భవన్ ప్రాంగణమంతా ఆహ్లాదకర వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా లోక్ భవన్‌ను విద్యుత్ దీపాల అలంకరణలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న అధిపతులంతా ఒకేచోట చేరిన ఈ కార్యక్రమం, రాష్ట్రంలో పరిపాలన సామరస్యాన్ని ప్రతిబింబించింది. గత ఏడాది కాలంలో రాష్ట్రం సాధించిన ప్రగతి, గణతంత్ర స్ఫూర్తి గురించి పలువురు ప్రముఖులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య దాదాపు గంటన్నర పాటు సాగిన ఈ 'ఎట్ హోమ్' కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

# ఎర్రకోటపై మువ్వన్నెల రెపరెపలు

ఢిల్లీ : గణతంత్ర వేడుకలు దేశరాజధాని ఢిల్లీలో అంగరంగ వైభవంగా సాగాయి. రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము.. ముఖ్య అతిథులతో కలిసి సంప్రదాయ 'రాష్ట్రపతి బగ్గీ'లో కర్తవ్య పథ్కు చేరుకున్నారు.జాతీయ జెండాను ఆవిష్కరిం చిన అనంతరం, 21 గన్ సెల్యూట్తో గౌరవ వందనం స్వీకరించారు. ఈ ఏడాది యూరోపి యన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా. యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ ముఖ్య అతిథులుగా హాజర య్యారు. కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ధరించిన తలపాగా అందరి దృష్టిని ఆకర్షించిం ది. అలాగే ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పా ల్గొన్న ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్రెర్ లేయెన్ భారతీయత ఉట్టిపడేలా డ్రెస్ ధరించారు. ప్రధాని మోదీ ప్రకాశవంతమైన ఎరుపు, పసుపు, ఉదా. ఆకుపచ్చ రంగులు కలగలిసిన తలపాగాను ధరించారు. జరీతో నేసిన బంగారు రంగు మోటిఫ్లతో అది ఆకర్ష ణీయంగా కనిపించింది. ఈ రాజస్థానీ సంప్ర దాయ తలపాగా.. పండగ వాతావరణాన్ని ప్ర తిబింబించింది. మరోవైపు ఉర్సులా.. మెరూన్ రంగులో గోల్డ్ డిజైన్ చేసిన డ్రెస్ ధరించారు. ఈ వస్త్రధారణతో ఈ వేడుక కు తగ్గట్టుగా ! ఆమెలో భారతీయ సంప్రదాయం ఉట్టిపడింది. ఆమె సాధారణంగా ధరించే ప్యాంట్సూ టస్కు భిన్నంగా ఈ దుస్తులు వేసుకున్నారు. ఐరోపా సమాఖ్యకు ఉర్సులా తొలి మహిళా అధ్యక్షురాలు.

**ఆకట్టుకున్న సిందూర్**

'ఆపరేషన్ సిందూర్'లో వాడిన పలు స్వదేశీ ఆయుధ వ్యవస్థల ప్రదర్శన ఈ సారి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తొలిసారి బ్యాటిల్ ఆరే ఫార్మాట్'లో మన సైన్యం ఈ కవాతు లో పాల్గొంది. అంటే యుద్ధ క్షేత్రంలో పాల్గొంటున్నట్లుగా మన ఆయుధాలు, నిఘా వ్యవస్థలు, బలగాలను ఈ పరేడ్లో ప్రదర్శించారు. 'ఆపరేషన్ సిందూర్' థీమ్తో రూపొందించిన భారత సైన్యం శకటం మరింత ఆకట్టుకుంది. త్రివిధ దళాల సమన్వయం ఎంత శక్తిమంతంగా ఉంటుందో చాటిచెప్పేలా దీన్ని రూపొందించారు. బ్రహ్మోస్, ఆకాశ్ ఆయుధ వ్యవస్థలు, 300 కి.మీ. దూరం వరకు లక్ష్యాలను ఛేదించగలిగే 'సూర్యాస్త్ర' రాకెట్ లాంచర్ వ్యవస్థ, యుద్ధట్యాంకు అర్జున్ వంటివి ఈ పరేడ్లో ప్రదర్శించారు. కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్, శక్తిబన్ రెజిమెంట్, రెండు మూపురాల ఒంటెలు, జన్స్కార్ గుర్రాలు వంటివి తొలిసారిగా కవాతులో పాల్గొన్నాయి.

# రిపబ్లిక్ డే పరేడ్ దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక: ప్రధాని మోదీ

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశరాజధాని ఢిల్లీలో అంబరాన్నంటాయి. కర్తవ్యపథ్‌లో జరిగిన అద్భుతమైన పరేడ్ ముగిసిన అనంతరం, ఈ వేడుకలు "దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక" అని ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఈ మేరకు సోమవారం ఆయన సోషల్ మీడియాలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ వేడుకల ద్వారా భారతదేశ ప్రజాస్వామ్య బలం, సాంస్కృతిక వారసత్వ సంపద, దేశాన్ని ఏకతాటిపై నిలిపే ఐక్యత ప్రదర్శితమయ్యాయని ఆయన పేర్కొన్నారు. దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంతో, గర్వంతో జరుపుకుందని ప్రధాని తెలిపారు. "గణతంత్ర దినోత్సవ పరేడ్, భారతదేశ అద్భుతమైన భద్రతా వ్యవస్థను ప్రదర్శించింది. ఇది మన దేశ సంసిద్ధత, సాంకేతిక సామర్థ్యం, పౌరులను రక్షించడంలో మనకున్న అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది" అని మోదీ మరో పోస్ట్‌లో వివరించారు. మన భద్రతా దళాలు నిజంగా దేశానికి గర్వకారణమని ఆయన కొనియాడారు.పరేడ్ ప్రారంభానికి ముందు, ప్రధాని మోదీ జాతీయ యుద్ధ స్మారకాన్ని సందర్శించి, దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడంతో గణతంత్ర వేడుకలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ పరేడ్‌లో భారత సైన్యం తొలిసారిగా 'బ్యాటిల్ అర్రే' ఫార్మాట్‌లో తమ యుద్ధ నైపుణ్యాలను ప్రదర్శించింది. స్వదేశీ ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలతో పాటు, వివిధ రాష్ట్రాలు, మంత్రిత్వ శాఖలకు చెందిన శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు కర్తవ్యపథ్‌లో కనువిందు చేశాయి. ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా ప్రధాని మోదీ పరేడ్ ముగిశాక ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి కర్తవ్యపథ్‌లో నడిచారు. ఆయన చాలా దూరం నడుస్తూ, ఇరువైపులా ఉన్న ప్రేక్షకులకు అభివాదం చేశారు. ప్రధానిని చూసిన ప్రజలు 'భారత్ మాతా కీ జై', 'మోదీ-మోదీ' నినాదాలతో హోరెత్తించారు. చేతిలో త్రివర్ణ పతాకాలు పట్టుకుని, ఉత్సాహంగా ఆయనకు స్వాగతం పలికారు. చిన్నారులు కుర్చీలపైకి ఎక్కి మరీ ప్రధానిని చూసేందుకు ఆసక్తి చూపారు. కొంత దూరం నడిచిన తర్వాత, ప్రధాని తన వాహనంలోకి ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. రాజస్థానీ సంప్రదాయ తలపాగా, నెమలి ఈకల అలంకరణతో మోదీ తన ప్రత్యేకమైన వస్త్రధారణతో మరోసారి ఆకట్టుకున్నారు.

# అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర వేడుకలు అద్భుతం

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో తొలిసారిగా నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు అద్భుతంగా జరిగాయని, ఈ కార్యక్రమం రాష్ట్ర భవిష్యత్ లక్ష్యాలకు అద్దం పట్టిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభివర్ణించారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఆయన సోమవారం తన స్పందనను తెలియజేశారు.నేలపాడులోని పరేడ్ మైదానంలో జరిగిన ఈ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్నిచ్చిందని పవన్ పేర్కొన్నారు. ప్రదర్శనలో పాల్గొన్న 22 శకటాలు రాష్ట్ర ప్రగతిని చక్కగా ప్రతిబింబించాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అమరావతి సకల సౌకర్యాలతో విశ్వనగరంగా అభివృద్ధి చెందాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు వివరించారు. ఈ వేడుకల వేదికపై నుంచి గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం రాష్ట్ర భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసిందని కొనియాడారు.

భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్రాభివృద్ధిని ముందుకు తీసుకువెళతామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తమ కూటమి ప్రభుత్వం వేసే ప్రతి అడుగు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## చిన్నారి ప్రాణాలు తీసిన చైనా మాంజా

చైనా మాంజా కారణంగా మరో విషాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలో ఐదేళ్ల బాలిక మాంజా కారణంగా ప్రాణాలు కోల్పోయింది. మేడ్చల్ జిల్లా ఖాజీపల్లి నుంచి తండ్రితో పాటు ఇద్దరు కుమార్తెలు ద్విచక్ర వాహనంపై కూకట్‌పల్లికి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. వివేకానందనగర్ హైవే వద్ద చైనా మాంజా బాలిక నిష్విక మెడకు చుట్టుకుంది. దాంతో ఆమె కిందపడిపోయింది. తీవ్ర గాయం కావడంతో బాలిక అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.చైనా మాంజా సాధారణ నూలు దారం కాదు. ఇది నైలాన్ లేదా సింథటిక్ పదార్థంతో తయారవుతుంది. దానిపై గాజు ముక్కల పొడిని పూస్తారు. ఈ దారం పక్షుల రెక్కలను, మనుషుల నరాలను కోసేంత ప్రమాదకరంగా ఉంటుంది. ఇది తెగిపోయి ఎక్కడైనా చిక్కుకుంటే ప్రాణాంతకంగా మారుతుంది. తెలంగాణ ప్రభుత్వం చైనా మాంజా అమ్మకాలపై నిషేధం విధించినప్పటికీ, కొందరు రహస్యంగా విక్రయిస్తున్నారు.

# అమరావతిలో తొలిసారి గణతంత్ర దినోత్సవ వేడుకలు

- మొదటి పేజి తరువాయి

వేడుకల అనంతరం గవర్నర్ అబ్దుల్ నజీర్ రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వం పది సూత్రాల ప్రణాళికతో అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. సామాజిక పెన్షన్లకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చి 63 లక్షల మందికిపైగా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చుతున్నట్లు వెల్లడించారు. 'దీపం' పథకం ద్వారా పేద మహిళలకు గ్యాస్ సిలిండర్లు అందిస్తూ ఆర్థిక భారం తగ్గించామని తెలిపారు.ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని, 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రణాళికలు అమలు చేస్తున్నామని గవర్నర్ చెప్పారు. నీటి భద్రతను ప్రధాన విధానంగా తీసుకుని పోలవరం సహా అన్ని సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం 'పొలం పిలుస్తోంది', 'రైతన్న మీ కోసం' వంటి కార్యక్రమాల ద్వారా నేరుగా మద్దతు అందిస్తున్నామని పేర్కొన్నారు.రవాణా రంగంలో రోడ్డు, రైల్వే, జల రవాణాకు సమాన ప్రాధాన్యం ఇస్తూ మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని, గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని పూడ్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాజధాని అమరావతి అభివృద్ధితో పాటు విశాఖను ఎకనామిక్ జోన్‌గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. విద్యుత్ రంగంలో ట్రూ డౌన్ చార్జీల అమలుతో వినియోగదారులపై భారం తగ్గించామని వివరించారు.

ఎంఎస్ఎంఈల ప్రోత్సాహం, ప్లగ్ అండ్ ప్లే విధానం, టూరిజం పాలసీ 202429 అమలు, స్వచ్ఛ ఆంధ్ర సేఫ్ ఆంధ్ర కార్యక్రమాలు, అమరావతి క్వాంటమ్ వ్యాలీ, ఏఐ టెక్నాలజీపై దృష్టి వంటి అంశాలను గవర్నర్ ప్రస్తావించారు. 2047 'స్వర్ణ ఆంధ్ర' విజన్‌తో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా విశాఖపట్నం, విజయవాడల్లో మెట్రో రైల్ ప్రాజెక్టులపై కూడా దృష్టి పెట్టినట్లు తెలిపారు.మొత్తంగా అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు రాష్ట్రానికి కొత్త అధ్యాయానికి నాంది పలికినట్టుగా, అభివృద్ధి, సంక్షేమాలపై ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబించేలా నిలిచాయి.

# భారత్‌తో మాది చారిత్రక బంధం

భారత్ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రభుత్వానికి, ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలోనే అత్యంత పురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలుగా అమెరికా, భారత్‌ల మధ్య చారిత్రాత్మక బంధం ఉందని ఆయన కొనియాడారు. సోమవారం ట్రంప్ సందేశాన్ని భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ లో పంచుకుంది. "మీ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమెరికా ప్రజల తరఫున భారత ప్రభుత్వానికి, ప్రజలకు నా హృదయపూర్వక అభినందనలు" అని ట్రంప్ తన సందేశంలో పేర్కొన్నారు.అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా భారత ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఏడాదిలో ఉమ్మడి లక్ష్యాల సాధనకు కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నట్లు ఆయన ఆకాంక్షించారు. "రక్షణ, ఇంధనం, కీలక ఖనిజాలు, అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ రంగాల్లో మన మధ్య బలమైన సహకారం ఉంది. క్వాడ్ వేదికగా బహుళస్థాయి భాగస్వామ్యంతో ఇరు దేశాలకు, ఇండో-పసిఫిక్ ప్రాంతానికి ప్రయోజనం చేకూరుతోంది" అని రూబియో తన ప్రకటనలో వివరించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి, దేశం సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిన రోజుకు గుర్తుగా ప్రతి ఏటా జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటారు. రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య సంప్రదాయాలను చాటుతూ దేశ రాజధాని ఢిల్లీలో జాతీయ పరేడ్, దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహిస్తారు.

# కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి

ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన క్రీస్తు కరుణాలయం (లూథరన్ చర్చి) ప్రతిష్టా మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి నూతన చర్చిని ప్రారంభించడంతో పాటు, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం చర్చి ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "దేవుడు మనకు పరీక్షలు పెడతాడు. కానీ, ఆ పరీక్షలను జయించే శక్తిని కూడా ఆయనే మనకు ప్రసాదిస్తాడు. ఎవరూ ఊహించని విధంగా ఈ మందిరాన్ని పునర్నిర్మించుకోవడం గొప్ప విషయం. కష్టాల్లో ఉన్న మన తోటివారిని ఆదుకోవడం, వారికి అండగా నిలవడం మనందరి బాధ్యత" అని ఉద్బోధించారు. ఏడాదిలోపే చర్చి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్న సంకల్పం నెరవేరిందని, పట్టుదలతో పనిచేసిన పునర్నిర్మాణ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. చేయి చేయి కలిపితే ఏదైనా సాధించవచ్చనడానికి ఈ నిర్మాణమే ఒక ఉదాహరణ అని కొనియాడారు. ఈ మందిర నిర్మాణంలో పాలుపంచుకునే అవకాశం దేవుడు తనకు కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

ఈ రోజుల్లో చిన్న చిన్న విషయాలకే యువత, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. "పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇది చాలా బాధాకరం. దేవుడు పెట్టే పరీక్షలను సంకల్ప బలంతో జయించాలి" అని ఆయన హితవు పలికారు. తన రాజకీయ జీవితాన్ని ఉదాహరణగా చూపుతూ, "2019లో మంగళగిరిలో పోటీ చేసి ఓటమి పాలయ్యాను. అయినా నేను భయపడలేదు. మరింత కసితో పనిచేసి ప్రజలకు దగ్గరయ్యాను. ఓటమిని ఒక పరీక్షగా స్వీకరించి ముందుకు సాగాను" అని గుర్తుచేశారు. కులాలు, మతాలు వేరైనా అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతూ కష్టాలను ఎదుర్కొందామని, దేవుడి ఆశీస్సులతో మంగళగిరిని అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, ఏపీఐఐసీ డైరెక్టర్ కనికళ్ల చిరంజీవి, ఏఈఎల్సీ అడ్మినిస్ట్రేటర్ పి.యస్ జోసఫ్, రైట్.రెవరెండ్ డాక్టర్ ఎస్.జే బాబూరావు, రెవరెండ్ డాక్టర్ కొడాలి విజయ్, రెవరెండ్ జే.ఏసురత్నం, సంఘ పెద్దలు, పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి అందరితో కలిసి ఫోటోలు దిగారు.

# భారత్, ఈయూ మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం..తగ్గనున్న కార్ల ధరలు!

విజయవంతమైన భారత్... ప్రపంచాన్ని మరింత స్థిరంగా, సుసంపన్నంగా, సురక్షితంగా మారుస్తుందని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ అన్నారు. భారత్ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆమె, భారత్‌తో చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం ఖరారు కానున్న తరుణంలో ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. మూడు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చిన ఆమె, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాతో కలిసి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.రేపు ప్రధాని మోదీతో జరగనున్న శిఖరాగ్ర సమావేశంలో భారత్, 27 దేశాల యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఫ్టీఏ)పై చర్చలు ముగిసినట్లు అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఈ ఒప్పందాన్ని "అన్ని ఒప్పందాలకూ తల్లిలాంటిది" (ఎశేష్ట్రవతీ శీట ఖశ్రీశ్రీ నమ్ఖశ్రీం) అని, "చరిత్రాత్మక ఒప్పందం" అని ఉర్సులా గతంలో అభివర్ణించారు. ఈ ఒప్పందం ద్వారా దాదాపు 200 కోట్ల జనాభాతో కూడిన అతిపెద్ద మార్కెట్ ఏర్పడుతుందని, ఇది ప్రపంచ జీడీపీలో దాదాపు నాలుగో వంతు అని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం యూరోపియన్ యూనియన్... భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇరుపక్షాల మధ్య వస్తు వాణిజ్యం 135 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఈ వాణిజ్య ఒప్పందం కోసం 2007లో చర్చలు ప్రారంభమైనా, 2013లో నిలిచిపోయాయి. 2022లో ఈ చర్చలను తిరిగి ప్రారంభించారు.

ఈ ఒప్పందంలో భాగంగా యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై సుంకాలను భారీగా తగ్గించడానికి భారత్ అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 110శాతం వరకు ఉన్న పన్నును తొలుత 40 శాతానికి, ఆ తర్వాత దశలవారీగా 10 శాతానికి తగ్గించనున్నట్లు సమాచారం. ఇది వోక్స్‌వ్యాగన్, మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ వంటి లగ్జరీ కార్ల కంపెనీలకు భారత మార్కెట్‌లో ప్రవేశాన్ని మరింత సులభతరం చేస్తుంది. దీంతో భవిష్యత్తులో యూరప్ కార్ల ధరలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.

# బీసీ కార్డు వాడినంత మాత్రాన అమాయకుడైపోతాడా?

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన కల్తీ మద్యం కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ బెయిల్ పై విడుదలైన సంగతి తెలిసిందే. తాజాగా ఆయనపై ప్రస్తుత మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్ర విమర్శలు గుప్పించారు. బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత... తాను తప్పు చేయలేదని, ఏ ప్రమాణానికైనా సిద్ధమని జోగి రమేశ్ చేసిన వ్యాఖ్యలపై సుభాష్ స్పందిస్తూ... "కేసులో అడ్డంగా దొరికిపోయి... దొంగ ప్రమాణాలు చేస్తే ఎలా?" అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జోగి రమేశ్ మంత్రిగా ఉండి, వీధి రౌడీలా వ్యవహరించారని మండిపడ్డారు. బెయిల్‌పై విడుదలైన తర్వాత ఏ ప్రమాణానికైనా సిద్ధమని చెప్పడంపై వాసంశెట్టి సుభాష్ ఫైర్ అయ్యారు. "కల్తీ మద్యంతో పాటు అగ్రిగోల్డ్ కేసులో కూడా సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు. బీసీ కార్డు వాడినంత మాత్రాన జోగి రమేశ్ అమాయకుడైపోతాడా అని నిలదీశారు. వైసీపీ చేసిన పాపాలకు దేవుడు వారిని 11 సీట్లకే పరిమితం చేశాడని సుభాష్ విమర్శించారు. జోగి రమేశ్ 83 రోజుల పాటు జైలులో ఉన్నారని, 8+3=11 అవుతుందని ఎద్దేవా చేశారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# జీకే వీధిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 26:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బీ.హెచ్.వి. రమణ బాబు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అదేవిధంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జీకే వీధి పంచాయతీ కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు.మండల పోలీస్ స్టేషన్ లో సీఐ సుధాకర్, ఎస్ ఐ సురేష్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించగా, ఐసిడిఎస్ కార్యాలయంలోనూ వేడుకలు జరిపారు. అలాగే మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, రాజ్యాంగ విలువలు, గణతంత్ర వ్యవస్థ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది, స్థానికులు పాల్గొని దేశభక్తి నినాదాలతో వేడుకలను ఉత్సాహంగా జరిపారు.

# శ్రీకాకుళంలో మువ్వన్నెల రెపరెపలు వేడుకల సందడి





- ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం
- కనులపండువగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు
- ఆకట్టుకున్న శకటాల ఊరేగింపు.. జాగిలాల విన్యాసాలు

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ శ్రీకాకుళం, జనవరి 26:**జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల మైదానంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం 9.00 గంటలకు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసు బృందాల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా శాంతికి చిహ్నంగా కలెక్టర్ , ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డిలతో కలిసి గాలిలోకి పావురాలు, రంగురంగుల బెలూన్లను వదిలారు. రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా నిర్వహించిన సాయుధ దళాల పరేడ్ ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. జిల్లా సాయుధ పోలీస్ దళం (ఎచ్చెర్ల) రిజర్వు ఇన్ స్పెక్టర్ ఎన్ .శంకర్ ప్రసాద్ పరేడ్ కమాండర్ గా వ్యవహరించగా, పరేడ్ బృందాలు గంభీరంగా అడుగులు వేశాయి. ఆర్మడ్ రిజర్వ్ ప్లటూన్ కమాండం గా ఆర్ ఎస్ ఐ ఎల్ .శ్రీనివాస రావు, ఎస్?.టి.ఎఫ్ ప్లటూన్ కమాండర్ గా ఆర్ ఎస్ ఐ జి.రవి, సివిల్ పోలీస్ బృందానికి పోలాకి ఎస్సై రంజిత్, మహిళా పోలీస్ ప్లటూన్ కు ఉమెన్ పి.ఎస్ ఎస్సై లావణ్య నాయకత్వం వహించారు. వీరితో పాటు ఏఆర్ ఎస్ ఐలు పి.గోవిందరావు, జి.వి.రావు, ఏఎస్సై బాలకృష్ణ మూర్తి, డబ్ల్యూఏఎస్సై ఎల్ .వెంకట లక్ష్మి పరేడ్ ను సమర్థవంతంగా నడిపించారు.

పోలీసు జాగిలాల (డాగ్ షో) విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ముఖ్యంగా ఎనిమిదేళ్ల 'మున్న' కలెక్టర్?కు, నాలుగేళ్ల 'బ్యూటీ' ఎస్పీకి పుష్పగుచ్ఛాలు అందించి గౌరవవందనం చేశాయి.

అనంతరం డైసి, మున్న, బ్యూటీలు కలిసి చేసిన 'ఒబీడియన్స్ డ్రిల్', రెండేళ్ల రోజా చేసిన అద్భుతమైన 'హార్డిల్ జంప్', అగ్నికీలల మధ్య నుంచి దూకడం, బ్యూటీ ప్రదర్శించిన 'పేపర్ అండ్ మిల్క్ ఎక్సర్ సైజ్' విన్యాసాలు చూసి మైదానం చప్పట్లతో మారుమోగింది. హ్యాండ్లర్లు ఎల్. మాధవరావు, కె. ఈశ్వరరావు, సిహెచ్. జనార్దన, వి. కోదండరావుల పర్యవేక్షణలో ఈ జాగిలాలు తమ తెలివితేటలను చాటాయి.

స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో 1000 మంది విద్యార్థుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. న్యూ సెంట్రల్ స్కూల్ విద్యార్థులు 'మూడు రంగుల జెండా', శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు చేసిన 'జయతు జయతు భారతం' గీతాలకు చేసిన నృత్యాలు అలరించాయి.

లావేరు కేజీబీవీ విద్యార్థులు ప్రదర్శించిన 'ఆపరేషన్ సింధూర్', శ్రీ సాయి విద్యామందిర్ వారి 'ఈ జెండా అమరుల తుది శ్వాసరా' ప్రదర్శనలు వీరజవాన్ల త్యాగాలను స్మరింపజేశాయి.



ఐటీడీఏ ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థులు తమ సాంప్రదాయ గీతంతో, అంబేద్కర్ గురుకులం విద్యార్థులు 'హం ఇండియా వాలే' నృత్యంతో ఆకట్టుకున్నారు.

పలు ప్రభుత్వ శాఖల అభివృద్ధిని ప్రతిబింబిస్తూ ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన మైదానంలో సందడి చేసింది. అనంతరం వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మొత్తం 150 మంది అధికారులు, సిబ్బందికి కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేసి సత్కరించారు. చివరగా వివిధ శాఖల స్టాల్స్ ను సందర్శించి పథకాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# గోపాలపట్నం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ కు ఘన సత్కారం

## ఉత్తమ సేవలకు గాను మెరిట్ సర్టిఫికెట్ ప్రదానం

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 26 :**గోపాలపట్నం లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ కు చెందిన కానిస్టేబుల్ ఎస్.వి.రామరాజు తన విధుల్లో చూపిన ఉత్తమ ప్రతిభ, నిబద్ధత మరియు ప్రజాసేవకు గాను "ఉత్తమ కానిస్టేబుల్" గా ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో గౌరవ జిల్లా కలెక్టర్ మరియు కమిషనర్ ఆఫ్ పోలీస్ గార్ల చేతుల మీదుగా ఆయనకు మెరిట్ సర్టిఫికెట్ అందజేశారు.

ఎస్.వి. రామరాజు గోపాలపట్నం పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ, విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణ, ప్రజల పట్ల స్నేహపూర్వక వైఖరి ప్రదర్శించారని ఉన్నతాధికారులు ప్రశంసించారు. ముఖ్యంగా లా అండ్ ఆర్డర్ సమస్యల పరిష్కారంలో, ప్రజలతో సమన్వయం సాధిస్తూ శాంతియుత వాతావరణాన్ని కాపాడటంలో ఆయన సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ఈ అవార్డు అందుకోవడం తనకు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా పోలీస్ శాఖ ప్రతిష్ఠను నిలబెట్టేలా మరింత నిబద్ధతతో పని చేస్తానని ఎస్.వి. రామరాజు ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఘనత సాధించిన సందర్భంగా గోపాలపట్నం పోలీస్ స్టేషన్ సిబ్బంది, సహచరులు, స్థానిక ప్రజలు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# రాంపురం కార్యాలయంలో వార్డు సమీక్ష సమావేశం



ముఖ్య అతిథిగా పాల్గొన్న పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్



**పెందుర్తి, పెన్ పవర్, జనవరి 26 :** రాంపురం కార్యాలయంలో జీవీఎంసీ 97వ వార్డు అధ్యక్షులు మెంతి మహేష్ అధ్యక్షతన వార్డు స్థాయి సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి పెందుర్తి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ, పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి వార్డు కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. వార్డు కమిటీల నియామక ప్రక్రియలో భాగంగా కింది స్థాయి కార్యకర్తల నుంచి అభిప్రాయ సేకరణ తప్పనిసరిగా జరగాలని అన్నారు. ప్రజలతో నిత్యం మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని పేర్కొన్నారు.

ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రజలను ఎలా మోసం చేస్తుందో స్పష్టంగా వివరించి, వారి అసలు ఉద్దేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని, రాబోయే రోజుల్లో ప్రజల విశ్వాసాన్ని మరింత బలపర్చేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇంచార్జి మరియు రాష్ట్ర యువజన విభాగం అధికార ప్రతినిధి కోరాడ చందు మాట్లాడుతూ, యువత పార్టీ కార్యక్రమాల్లో మరింత చురుగ్గా పాల్గొనాలని, సోషల్ మీడియా మరియు క్షేత్రస్థాయిలో పార్టీ గొంతుకగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, వార్డు కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# 87వ వార్డులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం



**గాజువాక: పెన్ పవర్, జనవరి 26:**జివియంసి 87వ వార్డ్ పరిధిలో కణితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు సిదార్థనగర్ లో ఎర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం పాల్గొన్నారు .జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైర్మన్ సిద్ధార్థ నగర్ లో వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం జగన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. ప్రజలందరికు గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు .రాజ్యాంగాన్ని రచించి నేటికి 77 సంవత్సరాలు పూర్తి చేసుకున్నామని. రాజ్యాంగాన్ని రచించడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో ఎన్నో దేశాలు తిరిగి వారి రాజ్యాంగాలని పరిశీలించి రాజ్యాంగాన్ని రూపొందించదమే కాకుండా ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా రూపొందించడం జరిగిందని. ఇది కేవలం ఒక పుస్తకం కాదు. కోట్లాది భారతీయుల స్వేచ్ఛ, సమానత్వం మరియు న్యాయానికి సజీవ సాక్ష్యం. కుల, మత, వర్గ విభేదాలు లేకుండా ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించాలని,దేశాభివృద్ధిలో మన వంతు పాత్ర పోషించినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయి బోండా అన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ అధ్యక్షుడు విజయరామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్,రాజన్ రాజు, బొడ్డేటి సత్తిబాబు, ద్రోణద్రి అప్పలనాయుడు,కణితి ఈశ్వరరావు, వై. భాస్కరరావు, భాగ్య లక్ష్మి,కడుపుట్ల శ్రీను,కళ్యాణ్ చెక్రవర్తి, ఆదినారాయణ,సూరిబాబు, జాన్ రమేష్, బల్రెడ్డి నాగేశ్వరావు, ఏటీఎన్ మూర్తి, దాలయ్య, సిద్ధార్థ నగర్ అసోసియేషన్ సభ్యులు, కణితి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పూర్వపు విద్యార్థుల ఆర్థిక సహకారంతో గునుపూడి లో కళావేదిక ప్రారంభం....





**నాతవరం పెన్ పవర్ (జనవరి 26):** మండలంలో గల గునుపూడి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వపు విద్యార్థుల ఆర్థిక సహాయంతో నూతనంగా నిర్మించిన కళావేదికను స్థానిక ఎస్సై వై తారకేశ్వరరావు సోమవారం ప్రారంభించారు.నేడు ఉన్నత స్థానాల్లో ఉండి తాము చదువుకున్న గునుపూడి హైస్కూల్ లో పూర్వపు విద్యార్థులు 2 లక్షల 50 వేల రూపాయలతో కళావేదిక నిర్మించడం ఎంతో అభినందనీయమని ఎస్సై వై తారకేశ్వరరావు అన్నారు. అంతేకాకుండా పూర్వం చదివిన పాఠశాలను గుర్తుంచుకొని స్కూలు రుణం తీర్చుకోవాలని సంకల్పంతో ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. అనంతరం తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.భవాని శంకర్ శాస్త్రి,వ్యాపారవేత్త పగిలిపోతురాజుకు పూర్వపు విద్యార్థులు సాల్వ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొంద్రు మరిడియ్య,వ్యాపారవేత్త పైల పోతురాజు,గొర్లి నాగేశ్వరరావు,వి.అప్పన్న బాబు,మిరపల వెంకటరమణ,ఎస్ వి ఎస్ ఎన్ మూర్తి,అంకం రెడ్డి రాంబాబు(జగ్గంపేట) సర్పంచ్ వేముల సూర్యనారాయణ, ఎంపీటీసీ పోలుపర్తి వెంకటరమణ,మాజీ సర్పంచ్ సుర్లస్వామి నాయుడు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లగుడి నాగేశ్వరరావు, పీకే గూడెం పిఎసిఎస్ అధ్యక్షుల నానబాబు,గుమ్మడి కొండ మాజీ సర్పంచ్ సుర్ల వెంకటరమణ,ఎంఈఓ కే.వరహాలు బాబు,స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం. భవాని శంకర్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**విజయనగరం జనవరి 26స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్.:** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి ఎం భవిత జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశం గణతంత్రంగా అవతరించిన చారిత్రాత్మక సందర్భాన్ని గుర్తుచేసుకొని గణతంత్ర దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జనవరి 26న దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యం స్వేచ్ఛ,సమానత్వం,న్యాయం వంటి రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ శుభదినం ప్రతి భారతీయుడికి గర్వకారణంగా నిలుస్తుంది. గణతంత్ర దినోత్సవం మనకు ఇచ్చిన హక్కులు,బాధ్యతలను గుర్తు చేస్తూ దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు కృషి చేయాల్సిన అవసరాన్ని తెలియజేస్తుంది.యువత రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగి సమాజంలో సమానత్వం ఐక్యతను పెంపొందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరికి తెలియజేశారు . అనంతరం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన న్యాయవాదులకు బహుమతులు అందజేసారు.

## 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘుమగా నిర్వహించిన జిల్లా పోలీసు శాఖ



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి





**శ్రీకాకుళం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ . జనవరి26:** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసు శాఖ ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మహేశ్వర రెడ్డి ఐపీఎస్ గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, రాజ్యాంగ విలువలు, దేశభక్తి భావనలను పోలీసు అధికారులు, సిబ్బందిలో మరింత బలపరిచేలా సందేశం ఇచ్చారు. ప్రజాసేవ, క్రమశిక్షణ, నైతిక విలువలతో విధులు నిర్వహిస్తూ దేశ భద్రత, ప్రజల రక్షణే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. అనంతరం పోలీసు అధికారులకు, సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీ కె.వి. రమణ, డీఎస్పీలు శ్రీ లక్ష్మణరావు, శ్రీ గోవిందరావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని వేడుకను విజయవంతంగా నిర్వహించారు.

## గణతంత్ర వేడుకల్లో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు





- జాతీయ జెండాను ఆవిష్కరించిన రామ్మోహన్ నాయుడు.
- దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
- దేశం విశ్వ గురువుగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది.

**శ్రీకాకుళం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 26 :** భారతదేశ ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలియజేశారు. సోమవారం నాడు న్యూ ఢిల్లీ లోని తన నివాసంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అయన పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సి.ఆర్.పి.ఎఫ్ జవాన్ల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అక్కడివారందరికీ మిఠాయిలు పంచిపెట్టారు.

మన రాజ్యాంగం అమలులోకి వచ్చి.. భారత ప్రజాస్వామ్య బలాన్ని, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను స్మరింపజేసే ముఖ్యమైన రోజు ఇది అని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ నేపథ్యంలో దేశ నిర్మాణంలో పాలుపంచుకుంటున్న సైనిక బలగాలు, భద్రతా దళాలు, శాస్త్ర సాంకేతిక రంగం, వ్యవసాయం, పరిశ్రమ, సేవా రంగాల్లో కష్టపడుతున్న ప్రతి ఒక్క భారతీయునికి కృతజ్ఞతలు తెలియజేశారు.

పౌర విమానయాన రంగం దేశ ఆర్థికాభివృద్ధికి, ప్రాంతీయ సమతుల అభివృద్ధికి, దేశాన్ని ప్రపంచంతో అనుసంధానించడానికి కీలకమైన పాత్ర పోషిస్తోందని అన్నారు. . విమానయాన రంగాన్ని మరింత ప్రజా హితముగా, అందరికీ అందుబాటులో ఉండేలా, సురక్షితంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.?

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం కొత్త దశలోకి



అడుగుపెడుతోందని.. రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ, వికసిస్తూ, విశ్వగురువుగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ప్రతి పౌరుడు తన తన బాధ్యతను గుర్తించి, రాజ్యాంగం అందించిన హక్కులతో పాటు కర్తవ్యాలను కూడా నిలబెట్టేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### ఉత్తమ అధికారిణిగా కె. శోభారాణికి

## జిల్లా కలెక్టర్ ప్రశంసలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 26:**గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయిలో నిర్వహించిన అధికారిక వేడుకల్లో శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఉపకమిషనర్ కార్యనిర్వాహణాధి కారిణి కె. శోభారాణి ఉత్తమ అధికారిణిగా ఎంపికై జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసలు అందుకున్నారు.దేవస్థానం పరిపాలనలో పారదర్శకత, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, ఆర్థిక నియంత్రణ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో చూపిన నిబద్ధతకు గుర్తింపుగా ఈ పురస్కారం ప్రదానం చేసినట్లు అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాసేవలో అంకితభావంతో పనిచేస్తున్న అధికారులను ప్రోత్సహించడమే గణతంత్ర దినోత్సవం లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ అవార్డు అందుకున్న కె. శోభారాణిని దేవస్థానం సిబ్బంది, భక్తులు అభినందించారు. ఆమె మరింత బాధ్యతతో సేవలు అందిస్తామని తెలిపారు.

## గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించిన విజ్ఞాన్ ఇన్ స్టిట్యూట్






**కూర్మాన పాలెం: పెన్ పవర్, జనవరి 26**

విజ్ఞాన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆటోనమస్, దువ్వాడ లో 77వ భారత గణతంత్ర దినోత్సవంను 26 తేదీ జనవరి 2026న ఘనంగా నిర్వహించింది. కార్యక్రమంలో లెఫ్టినెంట్ కాలనల్ నీరాజ్ కుమార్, కమాండింగ్ ఆఫీసర్, విశాఖపట్నం, ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

కార్యక్రమం జాతీయ గీతం పాడటం, ధ్వజారోహణం మరియు జాతీయ గానంతో ప్రారంభమైంది. ఇది సభలో ఉన్నవారిలో దేశభక్తి, గౌరవం, మరియు సత్కార భావనను పుట్టించింది.

లెఫ్టినెంట్ కాలనల్ నీరాజ్ కుమార్ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను, భారత రాజ్యాంగ విలువలను వివరించారు. విద్యార్థులను శిష్టాచారం, నిజాయితీ, దేశభక్తిను పాటిస్తూ, దేశాభివృద్ధిలో క్రియాశీలంగా పాల్గొనమని ఆకాంక్షించారు.

డా. వి. మధుసూధన రావు, రెక్టర్, విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, సభకు ప్రసంగిస్తూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. విద్యాసంస్థలు శిష్టాచారం, నైతికత మరియు సామాజిక బాధ్యతతో కూడిన పౌరులను తీర్చిదిద్దడంలో ముఖ్య భూమిక వహిస్తాయని అన్నారు. విద్యార్థులు గణతంత్ర విలువలను పాటిస్తూ, దేశాభివృద్ధికి ఘనంగా సహకరించాలని సూచించారు.

డా. జే. సుధాకర్, ప్రిన్సిపల్, విఐఐటీ, గణతంత్ర దినోత్సవం భారతదేశ ఐక్యత మరియు స్వాయత్తత్వానికి ప్రతీక అని స్పష్టం చేశారు. విద్యార్థులు దేశభక్తి, శిష్టాచారం, నిజాయితీను పాటిస్తూ, విద్య, నవీనత, మరియు సేవ ద్వారా దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. అలాగే, వికసిత భారత్ 2047 లక్ష్య సాధనలో యువత ముఖ్య భూమిక వహిస్తుందని గుర్తుచేశారు.

కార్యక్రమంలో, వివిధ పోటీల్లో విజేతలకు ప్రైజులు పంపిణీ చేయబడింది, ఇది విద్యార్థుల పాల్గొనడం మరియు ప్రతిభను ప్రోత్సహించింది. అనంతరం, విద్యార్థుల జానపద సంగీతం, నృత్యం ద్వారా భారతదేశం యొక్క సంపన్న వారసత్వం మరియు వైవిధ్యాన్ని ప్రతిబింబించే సాంస్కృతిక ప్రదర్శనలు అందర్నీ ఆపట్టుకున్నాయి.

డా. జే. సుధాకర్, ప్రిన్సిపల్, డా. వి. మధుసూధన రావు, రెక్టర్, సత్యలక్ష్మి, డీన్--స్టూడెంట్ ఆఫైర్స్, విఐపీటీ, కె. ఈశ్వర్, వైస్ ప్రిన్సిపల్, విజ్ఞాన్ స్టీల్ సిటీ పబ్లిక్ స్కూల్, మిస్టర్ చి. శివరామ కృష్ణ, డీన్--స్టూడెంట్ ఆఫైర్స్, విభాగాధిపతులు , ఫ్యాకల్టీ సభ్యులు ముఖ్య అతిధిని సత్కరించారు .ప్రేరణాత్మక ప్రసంగానికి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్య, వైద్యం, అభివృద్ధికి పెద్దపీట







**కోరమాండల్ లో గణతంత్ర దినోత్సవం**

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన**

**యూనిట్ అధిపతి సిహెచ్ .శ్రీనివాసరావు**

**ములగాడ ,పెన్ పవర్ ,జనవరి 26 :**కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ యూనిట్ అధిపతి సి.హెచ్ శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు.అనంతరం ఆయన మాట్లా డుతూ, కోరమాండల్ సంస్థ నాణ్యమైన ఎరు వుల తయారీలో దేశంలో అగ్రగామిగా నిలుస్తోం దని తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నాణ్యతను మరింత మెరుగుపరచేం దుకు ఆధునిక పద్ధతులను అమలు చేస్తున్నట్లు వివరించారు.పరిశ్రమ చుట్టుపక్కల ప్రాంతాల సామాజిక అభివృద్ధికి సంస్థ నిరంతరం కృషి చేస్తోందని ఆయన అన్నారు. విద్య, వైద్యం, సమాజాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా అనేక సేవా కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలల నిర్మాణం చేపట్టామని, చిన్నారుల అభివృద్ధి కోసం అంగన్?వాడీ కేంద్రాలను అభివృద్ధి చేశామని పేర్కొన్నారు.

గర్భిణీ మహిళలు ఆరోగ్యంగా ప్రసవించేందుకు అవసరమైన పోషకాహార ధాన్య కిట్లను అందిం చామని, అనేక గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహించి ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించామని తెలిపా రు. అవసరమైన వారికి కంటి శస్త్రచికిత్సలు కూడా నిర్వహించినట్లు వెల్లడించారు.

విద్యభివృద్ధిలో భాగంగా 58 వార్డుల్లోని విద్యార్థులు, విద్యార్థినులకు మొత్తం 32 వేల నోటు పుస్తకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.

ఈ వేడుకలో సంస్థ సామాజిక బాధ్యత విభాగం, అగ్నిమాపక విభాగం, నిర్వహణ విభాగం, కార్యకలాపాల విభాగం, వైద్య విభాగాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కోరమాం డల్ మహిళా సంఘం సభ్యులు శ్రీహరిపురం జీవీఎంసీ పాఠశాలలకు సుమారు రూ.60,000 విలువైన అలమారలు, పుస్తకాలను విరాళంగా అందించారు.

ఈ కార్యక్రమంలో సంస్థ మానవ వనరుల విభా గాధిపతి కె.వి.వి.వై.ఎస్. నారాయణ, ముఖ్య భద్రతాధికారి పిల్లా నారాయణ పాత్రుడు, పరిపాలన విభాగ సహాయ ప్రధాన నిర్వాహకు డు కాకి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సముద్ర గర్భంలో త్రివర్ణ పతాక ఆవిష్కరణ.

ఋషికొండ వద్ద వినూత్న గణతంత్ర దినోత్సవ వేడుకలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 26 :**గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఋషికొండ ఐటీ జంక్షన్ సమీపంలోని సము ద్రంలో వినూత్నంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. డైవ్ అడ్డా ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో సము ద్ర గర్భంలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి దేశభక్తి ని చాటుకున్నారు.డైవ్ అడ్డా సీఈఓ భద్రం రామిశెట్టి మాట్లాడుతూ, దేశభక్తి భావాన్ని కొత్త కోణంలో ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. డైవ్ మాస్టర్ బాబి, కె.ఎన్. విష్ణవ్, అర్జున్(లతో పాటు స్కూబా డైవర్స్ సంతోష్ కనకాల సము ద్రంలో సుమారు 15 అడుగుల లోతుకు వెళ్లి జాతీయ జెండాను ఆవిష్కరించారని వివరించారు.సముద్ర గర్భంలో త్రివర్ణ పతాకం రెపరెపలాడటం వీక్షించిన వారిని విశేషంగా ఆకట్టుకుంది.

ఈ వినూత్న కార్యక్రమం గణతంత్ర దినోత్సవ వేడుకలకు మరింత ప్రత్యేకతను సంతరించింద ని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# జీవీఎంసీ దమ్ము శ్రీనివాసరావుకు 77వ గణతంత్ర పురస్కారం

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 26 :** భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో 92వ వార్డు కార్మికుడు దమ్ము శ్రీనివాసరావు ప్రతిష్ఠాత్మక గణతంత్ర పురస్కారాన్ని అందుకున్నారు. జీవీఎంసీ మెయిన్ ఆఫీస్ విభాగం నుండి ఒకటి, వెస్ట్ జోన్ విభాగం నుండి మరొకటి చొప్పున ఉత్తమ కార్మికుడిగా రెండు పురస్కారాలు ఆయన ఖాతాలో చేరాయి. ఈ పురస్కారాలను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, అడిషనల్ కమిషనర్లు మరియు చీఫ్ మెడికల్ ఆఫీసర్?లు చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దమ్ము శ్రీనివాసరావు నిరంతర శ్రమ, కర్తవ్యనిష్ఠ, విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ తోటి కార్మికులకు ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. పారిశుధ్య నిర్వహణలో ఆయన చేసిన సేవలు విశేషమని, ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ పురస్కారం అందుకోవడం గర్వకారణమని పేర్కొన్న దమ్ము శ్రీనివాసరావు, తనకు ఈ అవకాశం కల్పించిన జీవీఎంసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే తపనతో విధులు నిర్వహిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి జీవీఎంసీ అధికారులు, సిబ్బంది, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను ఘనంగా నిర్వహించారు.



02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## వెంకటాపురంలో ఘనంగా నర్సింగ బిల్లమ్మ అమ్మవారి మహోత్సవం

- అమ్మవారిని దర్శించుకున్న జనసేన నాయకులు బెహరా భాస్కరరావు
- ఘనంగా అన్న సమారాధన కార్యక్రమం





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 26 :** జీవీఎంసీ 92 వ వార్డు, వెంకటాపురంలోని శ్రీ నర్సింగ బిల్లమ్మ అమ్మవారి దేవతామూర్తి ఆలయంలో తృతీయ వార్షికోత్సవ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని శ్రీ కృష్ణ యాదవ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు బెహరా భాస్కర రావు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించి, అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు, గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

ఈ మహోత్సవ కార్యక్రమంలో జనసేన పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యంగా ఉప్పిలి కనకరాజు, దాలిబోయిన శంకర్రావు, పీతల అప్పలరాజు, ఇల్లపు సురేష్, ఉరుకుటి అప్పలరాజు, పల్లా సూరిబాబు, ఉరుకుటి రాజేష్, ఉరికూటి సురేష్, నూనెల అప్పలనాయుడు, ఎలమంచిలి దుర్గారావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, భక్తులు హాజరై అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయం భక్తుల నామస్మరణతో, పూజా కార్యక్రమాల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. అన్న సమారాధన కార్యక్రమం శాంతియుతంగా, సజావుగా కొనసాగింది.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక ఐక్యతను, భక్తి భావనను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.

## దారకొండ పిహెచ్సీ వైద్యుడికి జిల్లా స్థాయి పురస్కారం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 26:**అల్లూరి సీతారామరాజు జిల్లా దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్సీ) వైద్యులు డాక్టర్ బాలాజీకి గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి పురస్కారం లభించింది. జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ చేతుల మీదుగా ఆయనకు జిల్లా బెస్ట్ మెడికల్ ఆఫీసరుగా, అలాగే జిల్లా చికెన్ సెల్ బెస్ట్ ఆఫీసరుగా పురస్కారాలు అందజేశారు.వైద్య సేవలతో పాటు ప్రజారోగ్య కార్యక్రమాల అమలులో విశేష కృషి చేసినందుకు ఈ అవార్డులు ప్రదానం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, స్థానికులు డాక్టర్ బాలాజీని అభినందనలు తెలిపారు.

## సింహాచలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ ఈఓ సింగం రాధ
- దేశభక్తి నినాదాలతో మార్మోగిన దేవస్థాన ప్రాంగణం

**సింహాచలం, పెన్ పవర్, జనవరి 26 :** కలియుగ ప్రత్యక్ష దైవంగా భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం, సింహాచలంలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి, క్రమశిక్షణ, ఆధ్యాత్మిక శోభ నడుమ ఘనంగా నిర్వహించబడ్డాయి. దేవస్థాన పరిపాలన భవనం ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలకు దేవస్థానం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం ఆమె గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది, స్వామివారి సంస్కృతోన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ గీతాన్ని ఆలపించి త్రివర్ణ పతాకానికి ఘనంగా వందనం సమర్పించారు. విద్యార్థులు పలికిన దేశభక్తి నినాదాలు దేవస్థాన ప్రాంగణాన్ని దేశస్ఫూర్తితో నింపాయి.

గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతపై డిప్యూటీ ఈఓ ప్రసంగం..

జెండా వందనం అనంతరం డిప్యూటీ ఈఓ శ్రీమతి సింగం రాధ విద్యార్థులు మరియు సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిస్తూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.



ఆమె మాట్లాడుతూ, "ఈ రోజు మన భారతదేశ చరిత్రలో అత్యంత గౌరవనీయమైన రోజు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి రావడంతో మన దేశం సంపూర్ణ గణతంత్ర దేశంగా అవతరించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ నిలవడానికి రాజ్యాంగమే పునాది" అని తెలిపారు. స్వాతంత్ర్య సాధన కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకోవాలని, పౌరులుగా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాలను బాధ్యతతో నిర్వర్తించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.

విద్యార్థులకు ప్రత్యేక సందేశం..

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,

"మీరు దేశ భవిష్యత్తు. క్రమశిక్షణ, దేశభక్తి, నీతి, నిజాయితీ వంటి విలువలను అలవర్చుకోండి. మంచి విద్యతో పాటు మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలి. 'దేశం ముందు -- మనం తర్వాత' అనే భావనతో జీవిస్తే భారతదేశం మరింత గొప్ప దేశంగా ఎదుగుతుంది. సింహాద్రి అప్పన్న కృపతో మీరు అందరూ ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశానికి గర్వకారణం కావాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారులు, ఇంజనీరింగ్ విభాగ అధికారులు, పర్యవేక్షణ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగిసిన అనంతరం దేవస్థానం తరపున హాజరైన వారందరికీ స్వామివారి ప్రసాదాలను పంపిణీ చేశారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సింహాచలం దేవస్థానంలో భక్తి, దేశభక్తి, క్రమశిక్షణ సమన్వయంతో విజయవంతంగా ముగిశాయి.



## అనకాపల్లి జిల్లాలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



రాజ్యాంగ విలువల పరిరక్షణకు పోలీసు బలగాల పునరంకిత భావం



**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 26 :** స్థానిక అనకాపల్లి జిల్లాలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం, ఎస్పీ క్యాంప్ కార్యాలయం మరియు అనకాపల్లి పట్టణంలోని ఎన్.టి.ఆర్ మైదానంలో జరిగిన ఈ వేడుకలు రాజ్యాంగ స్ఫూర్తిని చాటుతూ ప్రజలు, పోలీసు అధికారులు, సిబ్బంది సమక్షంలో వైభవంగా సాగాయి. జిల్లా పోలీస్ కార్యాలయం మరియు ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మరియు ఆయన సతీమణి, గౌరవ 3వ అదనపు సివిల్ జడ్జ్ మరియు 13వ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ నికిత సెంగర్ సంయుక్తంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు బలగాల నుండి గౌరవ వందనం స్వీకరించి, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "1950 జనవరి 26న మన రాజ్యాంగం అమలులోకి రావడం ద్వారా భారతదేశం సంపూర్ణ గణతంత్ర రాజ్యంగా అవతరించింది. ప్రతి పోలీస్ అధికారి రాజ్యాంగబద్ధమైన విలువలను కాపాడుతూ, ప్రజల భద్రత మరియు సేవలో నిరంతరం నిబద్ధతతో పనిచేయాలి" అని పిలుపునిచ్చారు.అనకాపల్లి పట్టణంలోని ఎన్.టి.ఆర్ మైదానంలో జరిగిన ప్రధాన వేడుకల్లో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన పోలీస్ కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పరేడ్ కమాండర్ బి.రామకృష్ణారావు నేతృత్వంలో ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది నిర్వహించిన కవాతు ప్రేక్షకులను ఆకట్టుకుంది. శాంతిభద్రతల పరిరక్షణలో కీలకమైన 'వజ్ర' వాహనం, మహిళా భద్రత కోసం కేటాయించిన ప్రత్యేక వాహనాల శకటాల ప్రదర్శన ప్రజల్లో భద్రతపై నమ్మకాన్ని పెంచింది. అలాగే జిల్లా పోలీస్ జాగిలాలు గోల్డీ, రీటా, వోల్గా, బన్నీ, రైడర్, రియో చేసిన విన్యాసాలు చిన్నారులు సహా ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. విధి నిర్వహణలో అసాధారణ ప్రతిభ కనబరిచిన 79 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ముఖ్యంగా అదనపు ఎస్పీ ఎల్. మోహనరావు, ఇన్స్పెక్టర్లు ఎస్. బాల సూర్యారావు, ఏ. స్వామి నాయుడు, జె. మురళి, అలాగే పలువురు ఎస్సైలు ప్రశంసలు అందుకోవడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలు పోలీస్ శాఖలో సేవా భావన, క్రమశిక్షణ మరియు రాజ్యాంగ విలువల పట్ల ఉన్న నిబద్ధతను ప్రతిబింబించాయి.



## 66 వార్డులో రిపబ్లిక్ డే వేడుకలు



**గాజువాక పెన్ పవర్, జనవరి 26:**మహా విశాఖ నగరపాలక సంస్థ 66 వార్డులో ఇందిరా కాలనీ ప్రాంతంలో ప్రాథమిక పాఠశాలలో 77 వ రిపబ్లిక్ డే( గణతంత్ర వేడుకలు) చాలా ఘనంగా నిర్వహించారు, అలాగే పిల్లలకి, స్కూల్ టీచర్స్ ఆధ్వర్యంలో చాక్లెట్లు స్వీట్లు, ప్రతి ఒక్కరికి ఇచ్చి, అందరికీ గణతంత్ర శుభాకాంక్షలు తెలియపరిచారు, కార్యక్రమానికి 66వ వార్డులో ఉన్న పార్టీ నాయకులు పాల్గొన్నారు, విద్యార్థిలు తల్లిదండ్రులు, తొ మనకు ప్రాథమిక పాఠశాలలో ఉన్న టీచర్స్, అందరూ కలిసి 77వ గణతంత్ర వేడుకలు,కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు .

## 72వ వార్డులో గణతంత్ర దినోత్సవ సంబరాలు



**గాజువాక : పెన్ పవర్, జనవరి 26**

జీవీఎంసీ 72వ వార్డు వైఎస్ఆర్సిపి కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 72వ వార్డు వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ సిరట్ల శ్రీనివాస్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. సిరట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం సామాన్యుడికి రక్షణ ఉందని ,రాజ్యాంగం అంటే కేవలం ఒక పుస్తకం కాదు కోట్లాది మంది సామాన్యుల ఆయుధమని అన్నారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, సత్యనారాయణ, రమణారెడ్డి, షణ్ముఖ మధు, రామిరెడ్డి, కృష్ణారావు, వెంకటేష్ గౌడ్, రామారావు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజార్ సిబ్బందికి రాష్ట్ర స్థాయి అవార్డులు

- విశాఖ రైతు బజార్లకు అరుదైన గౌరవం
- గోపాలపట్నం రైతు బజార్ ఎస్టేట్ అధికారి జి. ప్రసాద్ అవార్డు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 26 :** గ్రేటర్ శాఖపట్నంలోని పలు రైతు బజార్లలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గుంటూరులోని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విశాఖకు చెందిన రైతు బజార్ ఉద్యోగులకు రాష్ట్ర స్థాయి అవార్డులు ప్రదానం చేశారు. ఎం.వి.పి కాలనీ రైతు బజార్ ఎస్టేట్ అధికారి కె. వరహాలు, గోపాలపట్నం రైతు బజార్ ఎస్టేట్ అధికారి జి. ప్రసాద్, సీతమ్మధార రైతు బజార్ సహాయకుడు కె. సతీష్ కుమార్లకు ఈ గౌరవం దక్కింది. రైతు బజార్ల సీఈఓ కె. మాధవిలత (ఐఏఎస్) చేతుల మీదుగా వీరు అవార్డులు స్వీకరించారు. రైతు బజార్ల నిర్వహణలో పారదర్శకత, రైతులకు న్యాయమైన ధరలు కల్పించడం, వినియోగదారులకు నాణ్యమైన సరుకులు అందించడం, అలాగే రైతులు, వినియోగదారుల మధ్య నమ్మకాన్ని పెంచే విధంగా పనిచేయడంలో ఈ సిబ్బంది చేసిన కృషిని గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డులు ప్రకటించింది. బజార్ల అభివృద్ధి, పరిశుభ్రత, క్రమబద్ధమైన లావాదేవీలు, ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు వంటి అంశాల్లో వీరి సేవలు ప్రశంసనీయంగా నిలిచాయి.

రైతు బజార్ల సిబ్బందికి రాష్ట్ర స్థాయిలో అవార్డులు లభించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఇది విశాఖ రైతు బజార్లకు గర్వకారణంగా నిలిచిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయి గుర్తింపు తమపై బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో రైతు బజార్లను మరింత అభివృద్ధి చేసి, రైతులకు మేలు చేకూర్చేలా, వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించే దిశగా మరింత అంకితభావంతో పనిచేస్తామని వారు స్పష్టం చేశారు. రైతు బజార్ల సిబ్బందికి లభించిన ఈ గౌరవం, ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా రైతు బజార్ల వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా కీలక మైలురాయిగా నిలుస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

## పెందుర్తి నియోజకవర్గంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు స్ఫూర్తిగా తీసుకోవాలి
- పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు



**పెందుర్తి, పెన్ పవర్, జనవరి 26 :** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా, పెందుర్తి నియోజకవర్గంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు మరియు రాష్ట్ర ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఢిల్లీ నుంచి గల్లీ దాకా ప్రజలందరూ మమేకమై గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవాలి" అని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు రక్తం చిందించి, తమ ఆస్తులను, కుటుంబ సభ్యులను కోల్పోయి, అపార త్యాగాలు చేశారని గుర్తు చేశారు. అలాంటి మహనీయుల త్యాగాలకు విలువ, గౌరవం పెరగాలంటే ఇలాంటి పండుగ రోజుల్లో వారిని స్ఫూర్తిగా తీసుకొని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా సబ్బవరం మండలంలో మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ చేయడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పేర్కొన్నారు. అదే విధంగా ఈ పవిత్రమైన రోజున పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం, గ్రామంలో స్వచ్ఛ రథంను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

గ్రామాల్లో వ్యర్థ పదార్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, స్వచ్ఛ రథం ద్వారా చెత్తను సేకరించి, ఆ చెత్తకు బదులుగా ఏదో ఒక వస్తువు అందించే విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. దీని ద్వారా గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం పెరుగుతుందని, ప్రజల్లో బాధ్యతాయుతమైన ఆలోచన విధానం అలవడుతుందని ఆయన తెలిపారు. చివరిగా పెందుర్తి నియోజకవర్గ ప్రజలు, విశాఖపట్నం జిల్లా ప్రజలు మరియు రాష్ట్ర ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ మరోసారి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రథసప్తమి పురస్కరించుకొని 108 సూర్య నమస్కారాల కార్యక్రమం





శ్రీ విజయ దుర్గ ఓంకార్ యోగా సెంటర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 26 :** రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ విజయ దుర్గ ఓంకార్ యోగా సెంటర్ ఆధ్వర్యంలో 108 సూర్య నమస్కారాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సెంటర్ కు చెందిన బ్రాంచ్ వన్ లక్ష్మీపురం, బ్రాంచ్ టు చినముసడివాడ యోగా కేంద్రాల్లో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. యోగా సాధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని 108 సూర్య నమస్కారాలు చేసి రథసప్తమి ప్రాముఖ్యతను చాటారు.

ఈ సందర్భంగా యోగా ట్రైనర్లు సురేష్, రమా, పూజిత, గ్రీష్మిత మీడియాతో మాట్లాడుతూ, గత 36 సంవత్సరాలుగా తమ కుటుంబం మొత్తం యోగా సాధనకు అంకితమై పని చేస్తోందని తెలిపారు. యోగా ట్రైనర్లుగా శిక్షణ ఇస్తూ లక్ష్మీపురం, చిన ముసలివాడ బ్రాంచ్ లలో అనేకమందికి యోగా విద్య అందించామని చెప్పారు. యోగా సాధన ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను దూరం చేసి, ఇప్పుడు వారు సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే స్కూల్ విద్యార్థులకు కూడా ప్రత్యేకంగా యోగా శిక్షణ అందించి, ఇతర రాష్ట్రాల్లో జరిగే పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు.

ఈ పోటీల్లో తమ సెంటర్ విద్యార్థులు అనేక గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్, బ్రాంజ్ మెడల్స్ సాధించి సెంటర్‌కు మంచి పేరు తెచ్చారని వెల్లడించారు. ఈ విజేతల్లో తమ కుమార్తె కూడా ఉండడం గర్వకారణమని చెప్పారు. భవిష్యత్తులో మరింతమంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఇంకా ఎక్కువ గోల్డ్ మెడల్స్ సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగా అనేది రోజువారీ అలవాటుగా మార్చుకోవాలని, ఆరోగ్యకరమైన జీవనానికి యోగా ఎంతో అవసరమని తెలిపారు.

దేశ ప్రధాని నరేంద్ర మోడీ యోగా ప్రాధాన్యతను ప్రపంచానికి చాటుతున్న విధానాన్ని ఆదర్శంగా తీసుకొని ఈ యోగా సెంటర్ ను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న యోగా విద్యార్థులు మాట్లాడుతూ, తాము సుగర్, సయాటికా, పీసీఓడీ, స్పాండిలైటిస్ వంటి అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఈ సెంటర్ కు వచ్చామని తెలిపారు. యోగా ట్రైనింగ్ తీసుకున్న తర్వాత తమ ఆరోగ్యం పూర్తిగా మెరుగుపడిందని, 60 ఏళ్ల వయసులో కూడా 30 ఏళ్ల యువకుల్లా ఉత్సాహంగా ఉన్నామని ఆనందం వ్యక్తం చేశారు. తమకు నూతన జీవితం అందించిన యోగా గురువులు సురేష్, రమా, పూజిత, గ్రీష్మితలకు ఎప్పటికీ రుణపడి ఉంటామని సంస్థ సభ్యులు తెలిపారు.




## మండలంలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...





**నాతవరం పెన్ పవర్ (జనవరి 26):** మండలంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రమైన నాతవరంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ ఏ వేణుగోపాల్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ఎం సత్య శ్రీనివాస్, పోలీస్ స్టేషన్ లో ఎస్సైతారకేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం కేవలం పండగ మాత్రమే కాదని మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం, రాజ్యాంగ విలువలను కాపాడటం, సుసంపన్నమైన మన వైవిధ్యంలో ఐక్యతను సాధించాలనే మన గురుతర బాధ్యతను గుర్తుచేసే పవిత్ర దినమని, ఈ పవిత్ర దినాన న్యాయం, సమానత్వం, సోదర భావం వంటి విలువలు మరింత పరిరక్షించుకోవడానికి పునర్కితమవుతూ ముందుకు సాగాలని, ఇవే ఒక బలమైన దేశానికి మూల స్తంభాల అని అన్నారు. అంతేకాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణంలో కానీ, దేశ వ్యవస్థ పునర్నిర్మాణంలో గాని, ఎవరికి వారు తమ పాత్ర పోషించినట్లయితే సమిష్టిగా తన పాత్ర వహించినట్లయితే దేశ పునర్మానం జరుగుతుందని అన్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కే.వరహాల బాబు, ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, మాజీ ఎంపీపీ లు పారుపల్లి కొండబాబు, నేతల విజయ్ కుమార్, గన్నవరం పిఎసిఎస్ అధ్యక్షులు సింగంపల్లి సన్యాసి దేవుడు, పీకే గూడెం పిఎసిఎస్ అధ్యక్షులు అంక రెడ్డి నాన బాబు, మాజీ ఎంపీటీసీ బంగారు సూరిబాబు, మండల టిడిపి కన్వీనర్ శెట్టి గోపి, తాండవ డిసి మెంబర్ పారుపల్లి దాసు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం అమ్మకాలపై నిఘ.పెట్టిన ప్రొహిబిషన్ ఎక్సైజ్.

- అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్ 10 మద్యం సీసాలు స్వాధీనం
- ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాసరావు.




**గుమ్మలక్ష్మీపురం కురుపాం జనవరి 26 పెన్ పవర్.** కురుపాం మండలం లో గల స్థానిక గాంధీ నగర్ గ్రామంలో, సోమవారం నాడు ప్రోహిబిషన్ ఎ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు, రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించే డ్రై డేలో భాగంగా ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ మేరకు ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ. సామల సింహాచలం వద్ద తనిఖీలు నిర్వహించగా అతని వద్ద 10 మద్యం సీసాలు లభ్యమయ్యాయని వాటిని సీజ్ చేసి సింహాచలంను అదుపులో తీసుకొని కేసు నమోదు చేసామన్నారు. అదే విధంగా జీలుగు కళ్ళు అమ్మకాలపై కురుపాం మండలంలో గల చెరువుకొమ్ము వలస, శివన్నపేట, సోముదుల వలస గ్రామాలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వారి వద్ద నుండి 30 లీటర్ల జీలుగు కళ్ళు స్వాధీనం చేసుకొని వారికి జీలుగు కళ్ళు పై అవగాహన కల్పించి దానిని ధ్వంసం చేయడమైనదని శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలలో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ పి.సత్యనారాయణ, కానిస్టేబుల్ జగదీష్ సిబ్బంది పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా ములగాడలో టిడ్కో గృహాల ప్రారంభం

లబ్ధిదారులకు గృహ తాళాలు అందజేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 26 :** గత ప్రభుత్వ కాలంలో నిర్లక్ష్యానికి గురై తుంగలోకి తొక్కబడిన టిడ్కో గృహాలకు నేడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో నూతన జీవం లభించింది. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ములగాడ (హౌసింగ్) ప్రాంతంలో నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అధికారికంగా కేటాయిస్తూ సాంప్రదాయబద్ధంగా గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు ముఖ్య అతిథిగా పాల్గొని, తమ చిరకాల స్వప్నమైన సొంతింటి కోరికను నెరవేర్చుకునేలా లబ్ధిదారులకు ఇళ్ల తాళాలను స్వయంగా అందజేశారు. అనంతరం గృహాలలోకి ప్రవేశించి లబ్ధిదారులతో మాట్లాడి వారి ఆనందాన్ని పంచుకున్నారు. అదేవిధంగా, ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యం మరియు పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకుని నిర్మించిన ఎస్టిపి (వేస్ట్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్) ను కూడా గణబాబు ప్రారంభించారు.

దీని ద్వారా పరిసర ప్రాంతాల్లో కాలుష్యం తగ్గి మెరుగైన పారిశుద్ధ్య వసతులు అందుబాటులోకి రానున్నాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ అంగా దుర్గా ప్రశాంతి, పశ్చిమ వార్డ్ కార్పొరేటర్లు, టిడ్కో హౌసింగ్ అధికారులు, అలాగే కూటమి నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడిన గణబాబు, "పేదల సొంతింటి కలను నిజం చేయడమే తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యం. గతంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందించడం మా బాధ్యత" అని తెలిపారు.

లబ్ధిదారులు తమకు ఇళ్లు అందించినందుకు ముఖ్యమంత్రికి, ప్రభుత్వ విప్ గణబాబుకి కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. గణతంత్ర దినోత్సవం రోజునే గృహప్రవేశం చేయడం తమ జీవితంలో మరపురాని ఘట్టమని వారు పేర్కొన్నారు.

## ఎల్లప్పవానిపాలెంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ దాడి వెంకట రమేష్

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 26 :** విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం, జీవీఎంసీ 89వ వార్డు, ఎల్లప్పవానిపాలెం పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు సాయి సంక్షేమ హాస్టల్ లో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు అవగాహన చేసుకుని దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో, నైతిక విలువలతో ముందుకు సాగితేనే దేశానికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. గణేషమ్మ, హెడ్మాస్టర్ వేణుగోపాల్, హాస్టల్ వార్డెన్ గోవింద్, ఎంపీపీ హెడ్మాస్టర్ సన్యాసిరావు పాల్గొని గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అలాగే స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి సుందర్రావు, ఎస్. శ్రీనివాసరావు, బత్తుల శ్రీను తదితరులు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి దేశభక్తి భావాలను పెంపొందించేలా ప్రసంగించారు. విద్యార్థులచే నిర్వహించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చివరగా పాల్గొన్న అతిథులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి కార్యక్రమాన్ని ముగించారు.

# భారత రాజ్యాంగ అమలు దినోత్సవం ఘనంగా నిర్వహణ

**డా.బి.ఆర్.అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించిన నారిపల్లి సత్తిరాజు**



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 26 :** భారత రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని పురస్కరించుకొని 91వ వార్డు గోపాలపట్నం, లక్ష్మీ నగర్ లోని అంబేద్కర్ కళావేదిక వద్ద జైభీం సంక్షేమ సేవ సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్కి ఘన నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో ముందుగా డా.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, రాజ్యాంగ విలువలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ భారత రాజ్యాంగం సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి మౌలిక సూత్రాలపై ఆధారపడి ఉందని తెలిపారు. ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, దాని ఆచరణకు కృషి చేయాల్సిన బాధ్యత ఉందనన్నారు. ఈ కార్యక్రమంలో జైభీం సంక్షేమ సేవ సంఘం సభ్యులు బంగారి తులసిరామ్, సంజీవరావు, కృష్ణమూర్తి పాల్గొని ప్రసంగించారు. అలాగే తెలుగు దేశం పార్టీ 91వ వార్డు అధ్యక్షులు నారిపల్లి సత్తిరాజు, నరవ అనూష, అలజంగి శ్రీను, కనకమహాలక్ష్మి, సువ్వాడా మురళి కృష్ణ పాల్గొన్నారు. దళిత నాయకులు శ్రీనివాస్, జనసేన పార్టీ నాయకులు వర్మ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వక్తలు మాట్లాడుతూ డా. అంబేద్కర్ చూపిన మార్గాన్ని అనుసరిస్తూ సామాజిక న్యాయం, సమాన హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత రాజ్యాంగ అవగాహన పెంపొందించుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో జైభీం సంక్షేమ సేవ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## విశాఖ శ్రీ శారదా పీఠంలో ఘనంగా వార్షిక మహోత్సవాలు

- భక్తిశ్రద్ధలతో నాల్గవ రోజు వేడుకలు
- విశేష అభిషేకాలు, హోమాలు, వ్రతాలు



**పెందుర్తి, పెన్ పవర్, జనవరి 26 :** విశాఖ శ్రీ శారదా పీఠంలో నిర్వహిస్తున్న వార్షిక మహోత్సవాలు నాల్గవ రోజు అత్యంత భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక వైభవంతో కొనసాగాయి. వేదమంత్రోచ్చారణలు, హోమాల హోమాలతో పీఠ ప్రాంగణం దివ్యశోభను సంతరించుకుంది.

ఈ సందర్భంగా పీఠంలో ప్రతిష్ఠితమైన 18 అడుగుల ఏకశిలా శ్రీ దాసాంజనేయ స్వామివారి మూల విరాట్ కు విశేష అభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం హనుమాన్ చాలీసా పారాయణం భక్తుల సమక్షంలో ఆధ్యాత్మిక ఉత్సాహంతో సాగింది. భక్తుల శ్రేయస్సు, సౌఖ్యసంపదల కోసం శ్రీ రాజశ్యామల సౌభాగ్య వ్రతాన్ని నిర్వహించారు. ఈ వ్రతం ద్వారా సౌభాగ్యం, ఐశ్వర్యం, కుటుంబ శాంతి, దాంపత్య సుఖం, సంతానాభివృద్ధి, వ్యాపార--ఉద్యోగ వృద్ధి లభిస్తాయని ఋత్వికులు వివరించారు.

తదుపరి శాస్త్రోక్తంగా నిర్వహించిన

మృత్యుంజయ హోమం ద్వారా ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు, భయ నివారణ, రోగ ఉపశమన ఫలితాలు,

మన్యుసూక్త హోమం ద్వారా అంతర్గత శక్తి వికాసం, మానసిక బలవృద్ధి, శత్రు బాధల నుంచి రక్షణ, విజయ ప్రాప్తి, హనుమత్ మూలమంత్ర హోమం ద్వారా శక్తి, ధైర్యం, భక్తి, కార్యసిద్ధి, కష్ట నివారణ కలుగుతాయని ఋత్వికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, లోక కల్యాణార్థం గోమాతకు విశేష పూజలు చేశారు. అలాగే పీఠ ప్రాంగణంలో ఉన్న వివిధ దేవతా మూర్తులకు కూడా ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్నీ పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారి ఆశీస్సులతో, ఉత్తర పీఠాధిపతులు శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివారి నేతృత్వంలో భక్తిశ్రద్ధలతో సాగాయి. వేద మంత్రోచ్చారణలతో పీఠ ప్రాంగణం అంతా ఆధ్యాత్మికతతో ఉప్పొంగిపోయింది.

## హెడ్ కానిస్టేబుల్ తిరుపతిరావుకు పోలీస్ సేవా పతకం...



**పాడేరు, పెన్ పవర్,జనవరి 26:** 77 వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా అల్లూరి జిల్లా ఎస్పీ కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న

ముఖి తిరుపతిరావుకు సేవా పతకం లభించింది. ఈ మేరకు సోమవారం స్థానిక తలార్సింగి గ్రౌండ్స్ లో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఎస్పీ అమిత్ బర్ధర్ సమక్షంలో తిరుపతిరావుకు ఈ సేవా పతకం అందజేశారు. అదే విధంగా 2013లో తిరుపతిరావు అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా తొలిసారి పోలీస్ సేవా పతకం అందుకున్నారు. అలాగే పలు సార్లు ఆయన ఉత్తమ సేవలు అందించినందుకు గాను ప్రశంసా పత్రాలను పొందారు.

## ఘనంగా 77 వ గణతంత్ర వేడుకలు





**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**పాడేరు , పెన్ పవర్,జనవరి 26:** స్థానిక తలారిసింగి ప్రభుత్వం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల మైదానంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, జిల్లా పోలీసు దళాల నుండి గౌరవ వందనం స్వీకరించి జిల్లాకు సంబంధించిన వివిధ శాఖలు సాధించిన ప్రగతిని చదివి వినిపించారు. ఆనంతరం స్వాతంత్ర్య సమరయోధుడు గాం గంటం దొర కుటుంబ సభ్యులు రాంబాబు, బాబురావు లను దుస్సాల్వా, పూలమాలతో వారిని సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు . జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా నిర్వహించిన మారుమూల గిరిజన ప్రాంతాలకు డ్రోన్ల ద్వారా మందుల సరఫరా మరియు జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో పోలీస్ ప్రత్యేక దళాలు నిర్వహించిన ఆపత్కాలంలో ప్రమాదాలు ఎదురైనపుడు ఏ విధముగా ఎదుర్కోవాలో, పోరాడాలో చూపించిన ప్రదర్శన, పోలీస్ డాగ్ రాక్ యొక్క విన్యాసాలు మరియు డాగ్ షో అహూతులను విశేషంగా ఆకట్టుకొన్నాయి. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు చేసిన సంస్కృతిక, నృత్య ప్రదర్శనలు అలరించాయి. పెదగరువు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమం పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన ప్రదర్శనలో మొదటి బహుమతి గెలుచుకున్నారు. చిల్డ్రన్ హోమ్, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ,పాడేరు విద్యార్థినులు ద్వితీయ స్థానం, హుకుంపేట మండలం గుత్తలపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు తృతీయ స్థానాన్ని సొంతం చేసుకున్నారు. రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్సీ అకాడమీ విద్యార్థులకు ప్రత్యేక అకర్షణగా నిలిచి ప్రశంస అవార్డు ను అందించటం జరిగింది. ఏజెన్సీలోని 10 పాఠశాలల, కళాశాలల,విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

పరేడ్ మార్చ్ ఫాస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కేజీబీవీ, హుకుంపేట బాలికల పాఠశాలకు ప్రథమ బహుమతి, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల తలార్ సింగి బాలుర పాఠశాల ద్వితీయ బహుమతి, కేజీబీవీ, డుంబ్రిగుడ బాలికల పాఠశాల మూడవ బహుమతి సొంతం చేసుకున్నారు.

అటవీ శాఖ శకటానికి ప్రథమ బహుమతి, వైద్య – ఆరోగ్య శాఖ ఏర్పాటుచేసిన శకటానికి

ద్వితీయ బహుమతి లభించింది. గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య శాఖ ఏర్పాటు చేసిన శకటానికి తృతీయ స్థానం లభించింది. అటవీ శాఖ, వ్యవసాయ శాఖ,

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, రవాణా శాఖ, గ్రామీణ నీటి సరఫరా పారిశుధ్య శాఖ శకటాలు ఏర్పాటు చేశారు. అగ్నిమాపక శకటాన్ని ప్రదర్శినాలో పాల్గొన్నాయి.

స్టాల్స్ ఏర్పాట్లు

ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలుపై స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, డిఆర్డిఏ విడివికే లపై ప్రదర్శన ఏర్పాటు చేశారు. యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో స్టాల్ ఏర్పాటు చేశారు. వ్యవసాయ శాఖ – ప్రకృతి వ్యవసాయం ఉద్యానవన శాఖ సంయుక్తంగా , స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ, కాఫీ బోర్డు , గిరిజన సహకార సంస్థ, భూగర్భ మరియు జల వనరులు పరిశ్రమల శాఖ సంయుక్తంగా , ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్, పాఠశాల విద్యా శాఖ, గృహ నిర్మాణ శాఖ స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేశారు.

వ్యవసాయ శాఖ – ప్రకృతి వ్యవసాయం ఉద్యానవన శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన స్టాల్ కి ప్రథమ బహుమతి, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్ కి ద్వితీయ బహుమతి, కాఫీ బోర్డు స్టాల్ నకు తృ తీయ బహుమతి సొంతం చేసుకున్నాయి.

ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు, శకటాలకు, స్టాల్స్ నకు బహుమతులను సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ అమిత్ బర్దార్, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్,పాడేరు ఐటిడిఏ పివో తిరుమణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, పాడేరు ఇంచార్జ్ డి ఎఫ్ వో కె. ఉమా మహేశ్వరి, ఇంచార్జ్ డిఆర్వో అంబేద్కర్, ఇంచార్జ్ ఆర్ డివో ఎమ్ వివిఎస్ లోకశ్వరరావు, రాష్ట్ర సాంస్కృతిక, జానపద కళలు మరియు సృజనాత్మక అకాడమీ చైర్మన్ వంపూరు గంగులయ్య, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు పలు శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

- .ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్.తోయక జగదీశ్వరి.





**గుమ్మలక్ష్మీపురం జనవరి 26 పెన్ పవర్.** మండల కేంద్రంలో సోమవారం నాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ డా.టి.శ్రీవరం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కురుపాం నియోజకవర్గ శాసన సభ్యురాలు మరియు ప్రభుత్వ విప్.తోయక జగదీశ్వరి పాల్గొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.టి. శ్రీవరం జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,విద్యార్థులు చదువులో రాణిస్తూ క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.రాజ్యాంగ విలువలు,ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రాధాన్యతను అవగాహన చేసుకుంటూ దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో విద్యార్థులు దేశభక్తి గీతాలు,సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.అలాగే కళాశాల విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు బహుమతిగా పంపిణీ చేశారు.జిల్లా స్థాయి ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ మరియు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డి. రామయ్యతో పాటు అధ్యాపకులు,కళాశాల సిబ్బంది,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప సంచాలకులు కె. సదారావు చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ



**విశాఖ దక్షిణం పెన్ పవర్, జనవరి 26 :** సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాల కుల కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాఖ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవం తం చేశారు.ఈ సందర్భంగా ఉప సంచాలకులు కె. సదారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ, భారత రాజ్యాంగం అందించి న హక్కులు, బాధ్యతలను గుర్తు చేస్తూ గణతం త్ర దినోత్సవ విశిష్టతను వివరించారు. అధికారు లు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ శాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డివిజనల్ పీఆర్వో నారాయ ణరావు, ఏపీఆర్వో వి. శ్రీనివాసరావు, పీఆర్వో ఎం. కిషోర్, ఏఈ రామకృష్ణ, సీనియర్ అసిస్టెం ట్?తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొ న్నారు. దేశభక్తి గీతాల ఆలాపనతో కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 26 :**ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతపల్లి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గూడెం కొత్త వీధి మండలం దేవరాపల్లి పంచాయతీ పరిధిలోని మంగళపాలెం అద్దెరవీధిలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయ భారతి సారథ్యంలో ఈ కార్యక్రమం అంబరాన్ని అంటేటట్లు సాగింది.స్వాతంత్ర్యం సాధించి 77 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో, స్వాతంత్ర్యం విలువలు, గణతంత్ర వ్యవస్థ ప్రాముఖ్యత గ్రామస్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ గ్రామాన్ని ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ భారతి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఆర్పీఎఫ్ డీఎస్పీ వినీత హాజరై మాట్లాడుతూ, ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం తనకు నిజమైన దేశ సేవగా అనిపిస్తుందని పేర్కొన్నారు.తమ ప్రాంతాన్ని ఎంపిక చేసి ఇలాంటి వేడుకలు నిర్వహించినందుకు స్థానిక నాయకులు సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు, భారత్ ఆదివాసి పార్టీ అధ్యక్షులు మొట్టడం రాజాబాబు, మాజీ జెడ్పీటీసీ మచ్చల మత్స్యరాజు, కుమ్మరి రామలింగం, మాజీ సర్పంచ్ గడుతూరి బాబురావు, గ్రామ పెద్దలు సిరిబాల రాజు, మచ్చల బాబురావు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు మిఠాయిలు, చీరలను ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ భారతి



పంపిణీ చేశారు. విద్యార్థుల నృత్యాలు, దేశభక్తి గీతాలు, గ్రామస్తుల దింసా నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ వేడుకల్లో సీనియర్ అధ్యాపకులు డా. వి. రమణ, ఐ. రవీంద్ర నాయక్, కే. లీలా పావని, ఇతర అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ విభాగం, విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విమ్స్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

- ఉత్తమ సేవలందించిన వారికి ప్రశంస పత్రాలు అందజేసిన: డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు



**విశాఖ తూర్పు,పెన్ పవర్, జనవరి 26:**విశాఖ విమ్స్ హాస్పిటల్ ప్రంగాణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు, సెక్యూరిటీ గార్డ్స్ నుంచి గౌరవ వందనం స్వీకరించి అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల త్యాగఫలితంతో సిద్ధించిన స్వాతంత్ర అనంతరం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా మన భారతదేశం అవతరించిన రోజు యవత్ భారతావని పండుగగా జరుపుకునే రోజే రిపబ్లిక్ డే అన్నారు,దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఎందరో అమరవీరుల గురించి ఆయన తెలియజేశారు.ప్రజల కోసం ఏర్పాటు చేసిన అనేక రంగాల్లో వైద్య రంగానికి ప్రత్యేక స్థానం కలిగి ఉంది అన్నారు. ఆసుపత్రికి వచ్చే వారికి ప్రేమ అభిమానాలు చూపిస్తూ వారు కోలుకోవడానికి మంచి వైద్యం అందించడంలో ప్రతి ఒక్కరి పాత్ర చాలా కీలకమైంది అన్నారు,అటువంటి రంగంలో మనమందరం పనిచేయటం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం సిబ్బందికు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, వైద్యులు, సిబ్బంది పాల్గొనారు..

## విశాఖపట్నం పోర్ట్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండా ఆవిష్కరించిన పోర్ట్ చైర్ పర్సన్ డా. ఎం. అంగముత్తు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 26 :**విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పోర్ట్ స్టేడియంలో దేశభక్తి వాతావరణంలో ఘనంగా నిర్వహించబ డ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోర్ట్ చైర్?పర్సన్ డా. ఎం. అంగముత్తు, ఐఏఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సీఐఎస్ఎ ఫ్ పరేడ్?ను పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్?పర్సన్ మాట్లాడుతూ, విశాఖపట్నం పోర్ట్ సముద్ర రంగంలో అగ్రగామిగా నిలుస్తోందని, పబ్లిక్--ప్రైవేట్ పార్ట్?నర్?షిప్ ప్రాజెక్టులు, ఆపరేష న్స్ అండ్ మెయింటెనెన్స్ నమూనాలు, పునరు త్పాదక హరిత శక్తి వినియోగం వంటి వినూత్న కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు పొందుతోందని తెలిపారు. ప్రధాన మంత్రి ప్రతిపాదించిన “వికసి త్ భారత్” లక్ష్యాలకు అనుగుణంగా పోర్ట్ మౌ లిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారించ డంతో పాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయంగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే, సరుకు రవాణా కార్యకలాపాల్లో కొంత భాగాన్ని శ్రీకాకుళం జిల్లా ములపేట పోర్ట్?కు తరలించే ప్రక్రియ కొనసాగుతోందని, దుగ్గరాజప ట్నంలో నౌకా నిర్మాణ కార్యక్రమంలో విశాఖప ట్నం పోర్ట్ కీలక భాగస్వామిగా వ్యవహరిస్తోం దని తెలిపారు.పోర్ట్ పనితీరుపై వివరాలు వెల్లడిస్తూ, గత ఆర్థిక సంవత్సరంలో 82 మిలియన్ మెట్రిక్ టన్నులకుపైగా కార్గో నిర్వహించామని, ప్రస్తుత సంవత్సరంలో 90 ఎంఎంటీ లక్ష్యాన్ని చేరుకునే దిశగా పురోగతి ఉందని చెప్పారు. వచ్చే సంవత్సరంలో 100 ఎంఎంటీ కార్గో నిర్వహణ స్థాయికి చేరుకుంటా మని, దీనికి పి.పి.పి, బి ఓ టి.భాగస్వాములు మరియు.వి.పి.ఎ సిబ్బంది అందిస్తున్న సహకారమే ప్రధాన కారణమని పేర్కొన్నారు.

2025--26 సంవత్సరంలో పోర్ట్?లో రూ.200 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని, ఇవి విశాఖపట్నం నగరం, పొరుగు రాష్ట్రాలు మరియు దేశాభివృ ద్ధికి దోహదపడతాయని అన్నారు. దేశంలోనే అత్యంత విస్తృతమైన అంతర్గత రైల్వే అనుసం ధానం .వి.పి.ఎ కు ఉండటంతో పాటు, సమర్థ వంతమైన రోడ్డు మార్గాలు కార్గో రవాణాను మరింత సులభతరం చేస్తున్నాయని తెలిపారు.

అధికారులు, ఉద్యోగులు తమ సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించి దేశ స్థాయిలో ప్రమా ణాలను నెలకొల్పేలా పనిచేయాలని, విశాఖప ట్నం పోర్ట్ ఉన్నత ప్రమాణాలను కాపాడాలని చైర్?పర్సన్ పిలుపునిచ్చారు.వేడుకల సందర్భం గా దేశభక్తి నేపథ్యంతో సాంస్కృతిక కార్యక్ర మాలు ఆకట్టుకున్నాయి. సీఐఎస్ఎఫ్ ఆధ్వ ర్యంలో తుపాకీ కాల్పులు, శిక్షణ పొందిన గూఢ చారి కుక్కల ప్రదర్శన వంటి భద్రతా విన్యాసా లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రజల అవగాహన కోసం ఏర్పాటు చేసిన సీఐఎస్ఎఫ్ ఆయుధాల ప్రదర్శన, వివిధ విభాగాల శకటాల పరేడ్ సందర్శకులను ఆకర్షించాయి.

ఈ సందర్భంగా ఉత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగులు, విశేష ఫలితాలు సాధించిన స్టేక్? హోల్డర్లకు చైర్?పర్సన్ ప్రశంసా పత్రాలు, అవార్డు లు అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం గా నిర్వహించినందుకు సీఐఎస్ఎఫ్ కమాండెం ట్, డిప్యూటీ చైర్?పర్సన్, చీఫ్ విజిలెన్స్ ఆఫీస ర్, విభాగాధిపతులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, నిరంతరం సహకరిస్తున్న స్టేక్?హోల్డర్లు, ట్రేడ్ భాగస్వాములకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నిరుపేద రోగులకు అత్యాధునిక వైద్య సేవలకు

**జిల్లా కలెక్టర్ చేతుల మీదులుగా విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు కు అవార్డు ప్రధానం**

**విశాఖ తూర్పు,పెన్ పవర్,జనవరి26:**విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబుకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అవార్డును అందజేశారు.సోమవారం పోలీస్ బెరాక్స్ గ్రౌండ్స్ లో జరిగిన 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఈ అవార్డును అందుకున్నారు. విమ్స్ ఆస్పత్రి ద్వారా నిరుపేద రోగులకు అత్యాధునిక వైద్య సేవలను అందిస్తున్నందుకుగాను ఆయనకు ఈ అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

## ములగాడలో టిడ్కో గృహాల ప్రారంభం







**పేదల స్వంతింటి కల సాకారం**

**టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేసిన ప్రభుత్వ విప్ గణబాబు**

**ములగాడ, పెన్ పవర్,జనవరి 26 :**గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురై తుంగలోకి నెట్టబడిన టిడ్కో గృహాలు, తెలుగుదేశం ప్రభు త్వ పాలనలో తిరిగి ప్రాణం పోసుకున్నాయి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జనవరి 26న ములగాడ (హౌసింగ్) ప్రాంతంలో టిడ్కో గృహాలను లబ్ధిదారులకు సాంప్రదాయ బద్ధంగా కేటాయిస్తూ ఘనంగా గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గణబాబు ముఖ్య అతిథిగా పాల్గొని, లబ్ధిదారులకు ఇళ్ల తాళాలను స్వయంగా అందజేసి వారి చిరకాల స్వంతింటి కోరికను నెరవేర్చారు. అలాగే, ప్రాంతంలోని మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసిన వేస్ట్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్?ను కూడా ఆయన ప్రారంభించారు.

ఈ గృహప్రవేశ వేడుకల్లో జనసేన ఇంచార్జ్ అంగా దుర్గా ప్రశాంతి, పశ్చిమ వార్డ్ కార్పొరే టర్లు, టిడ్కో హౌసింగ్ అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పేదల స్వంతింటి కల నెరవేరుతుం దనడానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచిం దని పలువురు అభిప్రాయపడ్డారు.

## ఐ టి డి ఏ పాడేరు లో ఘనంగా 77 వ గణతంత్ర వేడుక





**పాడేరు, పెన్ పవర్,జనవరి 26:** సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ ప్రాంగణంలో జాతీయ జెండాను ఐటిడిఎ పిఓ తిరుమణి శ్రీ పూజ ఆవిష్కరించారు. అనంతరం ఐటిడిఏ లో వివిధ విభాగాలు సేవలందిస్తున్న అధికారులకు, సిబ్బందికి అవార్డులను ప్రధానం చేశారు. ముందుగా స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు, గాం మల్లుదొర, బిర్సా ముండా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల విద్యార్థులకు చాక్లెట్లు బిస్కెట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు, ఐటీడీఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, డిఆర్డిఏ పిడి వి. మురళి, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు పి.బి.కె పరిమళ, ,జిల్లా వైద్యానికి శాఖ అధికారి డాక్టర్ కృష్ణారావు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ సిబ్బంది, టి డి ఏ సిబ్బంది, వెలుగు సిబ్బంది, వైద్యారోగ్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పల్లాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం గణతంత్ర వేడుకలో:దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి



**పాడేరు , పెన్ పవర్ ,జనవరి26:**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారేలా పంచాయతీ కేంద్రంలో దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఎగురా వేసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి ఘనంగా గణతంత్ర వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ప్రజలకు స్వతంత్ర్య ఫలాలు అందించడమే లక్ష్యమని రాజ్యాంగ విలువలను మరింత బలంగా నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందని అన్నారు జనవరి 26, 1950న భారత రాజ్యాంగం అమల్లోకి రావడంతో భారతదేశం ఒక సంపూర్ణ ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా అవతరించిందని, ప్రతి పౌరుడికి సమాన హక్కులు, న్యాయం, స్వేచ్ఛ కల్పించడమే రాజ్యాంగం యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ గారు సహా అనేక మహానుభావుల అంకితభావం వల్లనే నేడు భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఎదిగిందని తెలిపారు దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ, చట్టాలను పాటిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఐక్యత, క్రమశిక్షణ,దేశభక్తి ఇవే గణతంత్ర దినోత్సవం మనకు ఇచ్చే ప్రధాన సందేశాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ భాస్కర్, టీడీపీ నాయకులు చవిటియ గోపాలం,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిం వివాహ పరిచయ వేదికకు విశేష స్పందన

- 200 మందికి పైగా హాజరు
- ఉచిత సేవగా కొనసాగుతున్న కార్యక్రమం




**విశాఖ ఉత్తరం, పెన్ పవర్ జనవరి 26 :**ముస్లిం వెల్ఫేర్ సొసైటీ (విశాఖపట్నం) ఆధ్వర్యంలో ముస్లిం వివాహ పరిచయ వేదికను సోమవారం ఉదయం 11 గంటలకు సింకా గ్రాండ్ హోటల్, దొండపర్తి, విశాఖపట్నంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనాబ్ హైదర్ అలీ సింకా అధ్యక్షత వహించారు.

ఈ వివాహ పరిచయ వేదిక పూర్తిగా ఉచిత సేవగా నిర్వహించబడింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 200 మంది పెండ్లి కాని యువతీ యువకులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. వధూవరుల అర్హతలు, విద్య, వృత్తి తదితర అంశాలను పరిశీలించి తల్లిదండ్రులు తగిన నిర్ణయాలు తీసుకున్నారు.

సింకా గ్రాండ్ హోటల్లో ఇది 10వ పర్యాయం ముస్లిం వివాహ పరిచయ వేదిక నిర్వహించడమని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి వేదికలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఈ పరిచయ వేదిక ద్వారా సుమారు 300 వివాహాలు విజయవంతంగా జరిగినట్లు తెలిపారు.

అలాగే, వివాహం కాని పేద కుటుంబాలకు చెందిన వధూవరులకు కమిటీ ఆధ్వర్యంలో ఉచితంగా వివాహాలు నిర్వహించి, ఖర్చులు భరించామని తెలిపారు. సింకా గ్రాండ్ హోటల్లో ఇప్పటివరకు సుమారు 10 మంది పేద వధూవరులకు అన్ని వసతులతో వివాహాలు జరిపినట్లు వెల్లడించారు.

ఇక ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమాజంలో శాంతి స్థాపన లక్ష్యంగా న్యాయవాదుల సహకారంతో వ్యాజ్యాలు నివారించే దిశగా ప్రతి నెల మొదటి శనివారంనాడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సింకా గ్రాండ్ హోటల్లో ఉచిత న్యాయ సలహా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేశారు.

## జీ.కే. వీధి హార్టికల్చర్ విభాగానికి ఉత్తమ సేవల పురస్కారాలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 26:**గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అల్లూరి జిల్లా అధికారుల చేతుల మీదుగా జీ.కే. వీధి మండల ఉద్యానవన అధికారిణి అరుణకుమారితో పాటు వంచుల పంచాయతీ పరిధిలోని అడగరపల్లి గ్రామానికి చెందిన కాఫీ లైజన్ వర్కర్ లోత గంగరాజు, ఫీల్డ్ కన్సల్టెంట్ ఎం. చిన్నారావు, అశోక్ కుమార్ లకు అవార్డులు అందజేశారు.కాఫీ రైతులకు అందించిన విశిష్ట సేవలను గుర్తించి ఐటీడీఏ పాడేరు ప్రాజెక్టు అధికారి (జాయింట్ కలెక్టర్) తిరుమణి శ్రీ పూజా చేతుల మీదుగా ఉత్తమ ఆర్టికల్చర్ అధికారిణిగా అరుణకుమారికి, ఉత్తమ కాఫీ లైజన్ వర్కర్ గా లోత గంగరాజుకు ప్రశంసా పత్రాలు అందించారు.హార్టికల్చర్ విభాగంలో ఈ అవార్డులు పొందడం ఎంతో ఆనందంగా ఉందని అవార్డు గ్రహీతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక అధికారులు, సహాయక సిబ్బంది, కాఫీ రైతులు తదితరులు వారికి అభినందనలు తెలిపారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com

# జెండా ఎగరేయని వెలుగు, విబి రాంజీ,కునుకూరు పాఠశాల ల్లో...!





**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 26:** ప్రతి కార్యాలయాల్లో అట్టహాసంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశించినప్పటికీ మండల కేంద్రంలో వెలుగు విబి రాంజీ కార్యాలయంలో జండా ఎగరేసిన దాఖలాలు లేవని, అలాగే కునుకూరు ఎంపీపీ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు, ఒకరు భాష వాళ్ళ ఇంటికి ఉన్నప్పటికీ జెండా ఎగరేసిన దాఖలాలు లేవు. బిజెపి నేత మేడిబొయిన చక్కెర రావు (చిన్న) ఆరోపించారు. ఈ విషయంపై బిజెపి నేత చిన్న మాట్లాడుతూ... భరతమాతను అవమానించినట్లు ఈ రెండు కార్యాలయాల సిబ్బంది, కునూ కూరు పాఠశాల సిబ్బంది వ్యవహరించారని, చిన్న ఆరోపించారు ఈ విషయంపై ఉన్నత అధికారులకు నివేదిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

ఈ విషయంపై ఎంపీడీవో జీడివి ప్రసాదరావుకు వివరణ కోరగా : వెలుగు, విబి రాంజీ కార్యాలయానికి మాకు ఎటువంటి సంబంధం లేదని, ఎవరి కార్యాలయాల్లో వారే గణతంత్ర దినోత్సవ వేడుకలు చేసుకోవాలని ఎంపీడీవో వివరణ ఇచ్చారు.

## దారకొండ పిహెచ్సీ వైద్యుడికి జిల్లా స్థాయి పురస్కారం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 26:**అల్లూరి సీతారామరాజు జిల్లా దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్సీ) వైద్యులు డాక్టర్ బాలాజీకి గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి పురస్కారం లభించింది. జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ చేతుల మీదుగా ఆయనకు జిల్లా బెస్ట్ మెడికల్ ఆఫీసరుగా, అలాగే జిల్లా చికెన్ సెల్ బెస్ట్ ఆఫీసరుగా పురస్కారాలు అందజేశారు.వైద్య సేవలతో పాటు ప్రజారోగ్య కార్యక్రమాల అమలులో విశేష కృషి చేసినందుకు ఈ అవార్డులు ప్రదానం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, స్థానికులు డాక్టర్ బాలాజీని అభినందనలు తెలిపారు.

## శారదనికేతన్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవం

- శారదనికేతన్ పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ మత్స్యరాజు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 26.**మండల కేంద్రము లో గల శారద నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ముందుగా జవహర్లాల్ నెహ్రూ, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ చెండా మత్స్యరాజు మాట్లాడుతూ.. భారత దేశానికి 1947ఆగస్ట్ 15 స్వాతంత్ర వచ్చిన తరువాత రాజ్యాంగ సభ దేశ రాజ్యాంగాని రూపొందించడానికి అనేక మంది మేధావులు కలిసి ఆలోచించి ప్రపంచ దేశాల రాజ్యాంగాన్ని అధ్యయన పరిశీలన చేయుటకు రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడుగా డాక్టర్ రాజేంద్ర, రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ గా డాక్టర్ అంబేద్కర్ ఎన్నికయ్యారన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నో దేశాల రాజ్యంగాలను పరిశీలించి బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని 2సం, 11నెలల 18 రోజులు ఎంతో ప్రయాసతో లిఖిత రాజ్యాంగము ను తయారు చేశారని, అవి నవంబర్ 26న 1949న ఆమోదించగా, జనవరి 26 తారీఖు 1950లో అమల్లోకి వచ్చిందన్నారు. బ్రిటిష్ రాజరిక వ్యవస్థ పోయి ప్రజాస్వామ్య వ్యవస్థ పాలన రావటం జరిగిందని, వంశ పారంపర్యంగా కాకుండా ప్రజలచేత, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా నిర్ణీత కాలానికి ఎన్నుకొనే పద్ధతి అమల్లోకి వచ్చిందన్నారు. సార్వభౌమ ప్రజాస్వామ్య సామ్యవాదం లౌకికావాదం దేశంలో ఏర్పడిందన్నారు. పాఠశాలలో విద్యార్థులు తమదైన శైలిలో రిపబ్లిక్ డే ఉపన్యాసాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఎస్ దోన్ను, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపై యువకుడు రోడ్డు ప్రమాదం.



**గుమ్మలక్ష్మీపురం జనవరి 26. పెన్ పవర్.**మండలంలో వనకాబడి పంచాయతీ తుమ్మిగూడ గ్రామ సమీపంలో బాలేస్ పంచాయితీ బాలేష్ గ్రామానికి చెందిన నిమ్మక కుమార్(23)తండ్రి నిమ్మక వెంకటేష్.సోమవారం తెల్లవారుజామున ద్విచక్ర వాహనంపై అదుపు తప్పి రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.ఈ మేరకు స్థానికులు ఇచ్చిన సమాచారం మేర కొండపోడు వ్యవసాయం చేసుకునేందుకు అటుగా వెళుతున్న సమయంలో తీవ్ర గాయాలతో పడి ఉన్న కుమారు ను చూసి హుటాహుటిన.కురుపాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని స్థానికులు తెలిపారు.వైద్యులు ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్య నిమిత్తం పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## హుకుంపేట పంచాయతీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**హుకుంపేట,పెన్ పవర్,జనవరి 26:**అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం హుకుంపేట పంచాయతీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా సర్పంచ్ పూర్ణిమ, పంచాయతీ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, వైస్ సర్పంచ్ గోవింద్ తదితరుల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.సర్పంచ్ పూర్ణిమ మాట్లాడుతూ 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా ప్రతీ సంవత్సరం జనవరి 26న దేశవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటామని తెలిపారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించినప్పటికీ అది 1950 జనవరి 26న అధికారికంగా అమల్లోకి వచ్చిందని వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూర్ణిమ, ఎంపీటీసీ కొమ్మ రమ, పంచాయతీ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, వైస్ సర్పంచ్ గోవింద్, వార్డ్ మెంబర్స్ నాగబాబు, లక్ష్మణ్, వెంకటేష్, పేసా కమిటీ సభ్యులు నాగమణి, ఈశ్వర్ రావు, హుకుంపేట నాయకులు అనిల్, రామకృష్ణ, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...!





**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 26 :** కొయ్యూరు మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో, రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కొయ్యూరు మంప పోలీస్ స్టేషన్, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బడుగు రమేష్ బాబు, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, ఎంపీడీవో జీడివి ప్రసాదరావు, డిప్యూటీ ఎండిఓ శ్రీనివాసరావు, ఎంఈఓ రాంబాబు, ఏవో బాలమురళీకృష్ణ, రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు జగదీష్ నాయక్, స్నేహలత రెడ్డి, సిహెచ్ఓ ప్రశాంత్ కుమార్, పోలీస్ స్టేషన్ లో కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్సై కిషోర్ వర్మ, ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే మండలంలోని ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## నడింపాలెం నుండి ఎం మాకవరం రోడ్డు కోసం నిరాహారదీక్ష




సిపిఐ పార్టీ నేతృత్వంలో దీక్ష

**కొయ్యురు, పెన్ పవర్ జనవరి26:**స్వాతంత్రం సిద్ధించి వందేళ్లు అవుతున్న గిరిజన ప్రాంతంలో అభివృద్ధి మాత్రం గిరిజనులకు ఆమడ దూరంలోనే ఉందని అల్లూరి సీతారామరాజు జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అన్నారు. మండలంలోని ఎం మాకవరం పంచాయతీ రహదారిని అనుకుని ఉన్న నడింపాలెం గ్రామం నుండి ఎం మాకవరం గ్రామం వరకు రహదారి నిర్మాణం తక్షణమే జరపాలని కోరుతూ నడింపాలెం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్షా శిబిరం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ... 1970లో కొయ్యూరు మండల సమితి అధ్యక్షుడిగాను 1980లో కొయ్యూరు మండలం ప్రజా పరిషత్ అధ్యక్షుడు గాను కొనసాగిన కొర్రు మల్లయ్య ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన ఎం మాకవరం గ్రామంనకు రహదారి నిర్మాణం జరగకపోవడం అత్యంత దుర్మార్గమని అన్నారు నాటి నుండి నేటి వరకు పాలకులు మారుతున్నారు తప్ప రహదారి నిర్మాణం శంకుస్థాపనలకే పరిమితమైందని సత్యనారాయణ అన్నారు మండలానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ గ్రామానికి మారుమూలనన్న మతం భీమవరం యూ చీడి పాలెం ప లకజీడి బూదరాల్ల తదితర పంచాయితీల్లోని గ్రామాల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు గిరిజన ప్రాంతంలో గిరిజనులకు నేటికీ డోలిమోతలు తప్పడం లేదన్నారు ప్రభుత్వం తక్షణమే స్పందించి నడింపాలెం నుండి ఎం మాకవర వరకు రహదారి నిర్మాణం చేపట్టాలని అన్నారు ఈ నిర్మాణం చేపట్టే వరకు మా నిరాహార దీక్ష కొనసాగుతుందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ అ ల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి జాతుకుమార్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు గోముదుర్గ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇరువాడ దేముడు ఎం. మాకవరం ఎంపీటీసీ పొడుగు రత్నం రావణా పల్లి ఎంపీటీసీ ఇరువాడ సత్యవేణి పార్టీ మండల కార్య దర్శి ఉల్లి సూరిబాబు ధన్యంరాజు కనకరాజు ఇరువాడ రాజు బుల్లి విజయకుమార్ పట్టుకూరి దార మల్లేష్ గుమ్మా రాంబాబు ఉల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## కేజీబీవీ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 26:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దేరాల గ్రామంలో ఉన్న కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం) పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థినులకు వివరించారు. రాజ్యాంగ విలువలు, పౌరుల కర్తవ్యాలు, హక్కులపై అవగాహన కల్పించారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో విజేతలైన బాలికలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం విద్యార్థినుల్లో దేశభక్తి భావాలను పెంపొందించేలా ఉత్సాహంగా సాగింది.

## లోహితసుకు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు



- ఎస్సీ ఎస్టీ పి.సి.ఆర్ మెంబర్ గా ఉత్తమ సేవలకు గుర్తింపు.
- 77వ రిపబ్లిక్ ఆఫ్ డే వేడుకలు సందర్భంగా జిల్లా కేంద్రంలో అవార్డు ప్రధానం.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 26.**ఎస్సీ, ఎస్టీ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ విభాగంలో మెంబర్ గా పనిచేస్తున్న చెండా లోహితసు ఉత్తమ సేవలు అందించినందుకుగాను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సిఎస్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందజేశారు. చెండా లోహితసు అల్లూరి జిల్లాకు చెందిన పెదబయలు మండల వాసి. ఆయన పౌర ప్రజా సమస్యల పరిష్కార దిశగా అలుపెరగని మొక్కవోని దీక్షతో నిత్యం సేవ కార్యక్రమాలు నిర్వహిస్తు అనేక మంది దీర్ఘకాలిక సమస్యలను అధ్యయన పరిశీలన చేసి సివిల్ కేసులు జిల్లా జ్యూడిషియల్ కోర్టు వరకు వెళ్లేందుకు తోడ్పాటు అందించటం, సామాన్య ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టి రాజీ మార్గాన్ని అనుసరించడంలో ఎనలేని కృషి చేసినందుకు అల్లూరి జిల్లా కలెక్టర్ గుర్తించి రిపబ్లిక్ డే సందర్భంగా ఆయనకు ఉత్తమ అవార్డును అందజేశారు. రిపబ్లిక్ డే నిర్వహణ వేదికలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిణి తిరుమణి శ్రీ పూజ, జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ సమక్షంలో ప్రశంస పత్రం అందజేయడం విశేషం. గిరిజనుల కొరకు ఉత్తమ సేవలు చేస్తున్నా లోహితాసుకు అవార్డు రావడం పట్ల జిల్లా, మండల వాసులు, సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ సేవలందించిన జీ.కే. వీధి కానిస్టేబుల్స్‌కు ఉత్తమ పురస్కారాలు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 26:**మండలంలోని గూడెం కొత్తవీధి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ తన ఉద్యోగరిత్యా ఉత్తమ ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్స్ వనగల లింగన్న దొర, ధనుంజయ్ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అల్లూరి జిల్లా కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు.వారు పోలీస్ స్టేషన్దలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు ప్రతిభా పురస్కారాలు పొందిన ఈ ఇద్దరికి ప్రత్యేక అభినందనలు సీఐ సుధాకర్, ఎస్?ఐ సురేష్, ఇతర సిబ్బంది, స్థానికులు తెలిపారు.

## ప్రజా సంక్షేమం అభివృద్దే కూటమి లక్ష్యం:ప్రసాదుల శ్రీనివాస్





**గాజువాక: పెన్ పవర్, జనవరి 26:** ప్రతి ఒక్కరూ భారత దేశ రాజ్యాంగాన్ని గౌరవించాలని గాజువాక తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఎంతోమంది ప్రాణ త్యాగాల వలన దేశానికి స్వాతంత్రం వచ్చిందని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పుచ్చ విజయకుమార్, వివిధ వార్డుల అధ్యక్షులు సింగూరి అనంత్, వామడ వాసు, నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షుడు తమిరె శివప్రసాద్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముంచంగిపుట్టులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**ఎంపీడీవో, తహసిల్దార్, స్థానిక పోలీస్ స్టేషన్ లా ఆవరణలలో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహణ.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 26.** మండలంలో గల ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయల ఆవరణములలో, స్థానిక పోలీస్ స్టేషన్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ.. 1950 జనవరి 26న మన దేశంలో పూర్తిస్థాయిలో గణతంత్ర రాజ్యంగం అవతరించిందన్నారు. గణతంత్రం అంటే కేవలం హక్కులు మాత్రమే కాదు బాధ్యత కూడా కలిగి దేశ అభివృద్ధిలో మన వంతు పాత్ర పోషించాలని, అప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయి అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించబడిన మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అని, ఇది కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ సమానత్వం కల్పిస్తుందని, కుల మత వర్గ విభేదాలు లేకుండా ప్రతి పౌరుడుకి సమాన హక్కులు కల్పించిన గొప్ప రాజ్యాంగం అన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా నిలబెట్టుటకు ప్రతి ఒక్కరూ బాధ్యత కలిగి, రాజ్యాంగ విలువలకు లోబడి పని చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మండలంలో గల దారేలా పంచాయతీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలో సర్పంచ్ పాండురంగ స్వామి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఐక్యత, క్రమశిక్షణ దేశభక్తి గణతంత్ర దినోత్సవం అందిస్తున్న ముఖ్య సందేశం అన్నారు. అంతకుముందు జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, విద్యాశాఖ అధికారులు, రెవిన్యూ శాఖ అధికారులు, పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పీజికల్ డైరెక్టర్ వరలక్ష్మి సేవలకి గుర్తింపు, ఉత్తమ పురస్కారం



**చింతపల్లి,పెన్ పవర్, జనవరి 26:**అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలికలు) లో పీజికల్ డైరెక్టర్ గా స్కౌట్ గైడ్ క్యాప్టెన్ గా విధులు నిర్వహిస్తున్న లోచెల. వరలక్ష్మికి గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవలకు గాను పురస్కారం అందజేయబడి ప్రజా స్తాయిలో గుర్తింపును పొందింది.పాడేరు గణతంత్ర దినోత్సవ వేడుకలో జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్, ఐటీడీఏ పి.ఓ. తిరుమణి శ్రీ పూజి చేతుల మీదుగా ఆమెకు ఉత్తమ పురస్కారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది, స్థానికులు ఆమె సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.

## గూడెం కొత్త వీధి ఏకలవ్య మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ కు ఉత్తమ పురస్కారం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 26:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.వి. రమణరావుకు గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆయన చేసిన సేవలకు గాను ప్రత్యేక గుర్తింపు లభించింది.పాడేరులో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలో జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ చేతులమీదుగా రమణరావుకు ఉత్తమ సేవల పురస్కారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పిఒ తిరుమల శ్రీ పూజ, జిల్లా ఎస్పీ సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రతిభకు.. ప్రశంసా



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 26:** గూడెం కొత్త వీధి తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ మనోజ్, వీఅర్వో తగ్గి రామారావు, వీఆర్ఏ పసుపులేటి సూర్యనారాయణ లకు గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారం లభించింది.సోమవారం పాడేరులో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ వీరికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ పురస్కారం తమ ప్రతిభకు తగిన గుర్తింపుగా ఉందని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ పురస్కారాలు అందుకోవాలని తహశీల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, కుటుంబీకులు, బంధువులు ఫోన్ ద్వారా అభినందనలు తెలిపారు.

## చింతపల్లి గ్రామపంచాయతీ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

సర్పంచ్ పుష్పలత



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 26 :-** చింతపల్లి మేజర్ పంచాయతీ సచివాలయ ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుష్పలత మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల ఫలితంగా సిద్ధించిన భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి హక్కులతో పాటు బాధ్యతలను కూడా నిర్దేశిస్తుందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నడుచుకోవాలని పిలుపునిచ్చారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశగా చింతపల్లి పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలిపారు. ఇందుకోసం గ్రామ ప్రజలందరూ సమిష్టిగా సహకరించాలని కోరారు.

వేడుకల అనంతరం సర్పంచ్ పుష్పలత స్థానికంగా ఏర్పాటు చేసిన 'చెత్త నుండి సంపద తయారీ కేంద్రం' అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పారిశుద్ధ్య నిర్వహణకు పంచాయతీ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. చెత్త శుద్ధి ప్రక్రియను మరింత శాస్త్రీయంగా అభివృద్ధి చేసి, గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పంచాయతీ అభివృద్ధికి సంబంధించిన పలు సూచనలు చేస్తూ, కొనసాగుతున్న పనుల పురోగతిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూర్ సాహెబ్, వార్డు సభ్యులు, చింతపల్లి పంచాయతీ సెక్రటరీ ముక్కలి వెంకటరావు, పంచాయతీ గుమస్తా అంబేద్కర్, సచివాలయ సిబ్బంది, అరకు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు నాగభూషణం, స్థానిక కూటమి నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## 'యుఫోరియా' అందరూ చూడాల్సిన సినిమా.. మిస్ కావద్దు.. నటి భూమిక







**విశాఖ పెన్ పవర్ జనవరి 26:**'యుఫోరియా'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు దర్శకుడు గుణశేఖర్. ఆయన దర్శకత్వంలో భూమిక, సారా అర్జున్, గౌతమ్ వాసుదేవ్ మేనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రమిది . ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో విశాఖపట్నం లోని ఒక హోటల్లో మీడియా సమావేశం నిరవహించారు యూనిట్... ఈ సందర్బంగా దర్శకుడు గుణ శేఖర్ మాట్లాడుతూ ఈ సినిమా అందరినీ ఆలోచింపచేస్తుందన్నారు.

"యుఫోరియా'కు ప్రతి కుటుంబంలో ఒకరు కనెక్ట్ అవుతారు. కొత్త వాళ్లతో ఈ సినిమా చేయాలని 6 నెలలు ఆడిషన్స్ చేశాం. 20 మంది కొత్తవారిని తీసుకున్నాం. టీనేజ్ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన వయసు. ఈ సినిమాలోని ప్రధాన పాత్రల్లో నటించినవారు అందరూ టీనేజ్ వాళ్లే. కథ వింటున్నప్పుడే సారా అర్జున్ అయితే బాగుంటుందని నిర్మాత నీలిమ చెప్పింది. సారా అర్జున్ నటిస్తేనే ఈ సినిమా తీద్దాం లేదంటే ఆపేద్దాం అని ఆమెతో చెప్పా. రేపు సినిమా చూశాక కూడా అందరూ ఇదే అంటారు. అంత గొప్పగా నటించింది. ఈ అమ్మాయి వయసు 17 ఏళ్లు అయినా.. చాలా ఉన్నతంగా ఆలోచిస్తుంది. ఈ రోజుల్లో ఇలాంటి కథ కచ్చితంగా ప్రేక్షకుల చెప్పాలి అని వెంటనే ఓకే చేసేసింది"అన్నారు.. ట్రయిల్ లో సివిల్ సర్వెంట్ అవ్వాలని కలలు కనే అమ్మాయిగా సారా అర్జున్ కనిపించింది. ఆ అమ్మాయి ఒక పార్టీకి వెళుతుంది. ఆ తర్వాత ఆమె జీవితం తల్లకిందులు అవుతుంది. పోలీసులు పోక్సో కేసు పెట్టాలని ఎందుకు అనుకుంటున్నారు? తనయుడికి జన్మ ఇచ్చినందుకు భూమిక ఎందుకు బాధ పడ్డారు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలన్నారు

నటి భూమిక మాట్లాడుతు.."ఇందులో ఎంతో కీలకమైన పాత్ర వింధ్య.. ఈ పాత్ర కోసం భూమికని తీసుకుందాం అని నీలిమ దర్శకుడు కి చెప్పగానే నన్ను కలిశారు... గతం లో అనేక బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించి అందరి మన్నలను పొందాను ఇది కూడా అందరికి నచ్చే పాత్ర.. ప్రస్తుత సమాజం లో ప్రతి అమ్మాయి, ప్రతి గృహిణి ప్రతి ఫాదర్ ప్రతి అన్న, తమ్ముడు, అందరు చూడాల్సిన కథ తో వస్తున్నా చిత్రాన్ని ఆదరించాలని కోరారు...గౌతమ్ వాసుదేవ్ మీనన్, సారా అర్జున్, నాజ?ర్, రోహిత్, విఘ్నేష్ గవిరెడ్డి, లిఖిత యలమంచలి, అడ్డాల పృధ్వీరాజ్, కల్ప లత, సాయి శ్రీనికా రెడ్డి, అశ్రిత వేముగంటి, మాథ్యూ వర్గీస్, ఆదర్శ్ బాలకృష్ణ, రవి ప్రకాష్, నవీనా రెడ్డి, లికిత్ నాయుడు ఇతర ప్రధాన తారాగణం. పేర్కొన్నారు..

## వంచుల పంచాయతీ కేంద్రంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 26:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయతీ కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ శివ, స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ, కూటమి నాయకులు, వైసిపి నేతలు, సచివాలయం సిబ్బంది సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.జెండా ఆవిష్కరణ అనంతరం గణతంత్ర దినోత్సవం ఎందుకు వస్తుందో, దానిని ఎందుకు నిర్వహించుకోవాలో అనే అంశాలపై వివరించారు. ప్రజలకు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను అవగాహనగా తెలియజేసేందుకు ఇది ముఖ్యమైన సందర్భంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చల్లంగిశ్రీధర్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొండబాబు, బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి చల్లంగి అచ్యుత్, వైసీపీ నాయకులు వనపల రాజేష్, పోత్తూరు గంగరాజు, అరడ సత్తిబాబు, బంగారు రాజు, గ్రామస్తులు శేఖర్, ఆశా అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ద

## ఈఎన్‌సీలో 77వ గణతంత్ర దినోత్సవం

నౌకాదళ స్థావరంలో అంగరంగ వైభవంగా సాంప్రదాయ పరేడ్





**ములగాడ, పెన్ పవర్, జనవరి 26 :**77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకు ని తూర్పు నౌకాదళ కమాండ్ (ఈఎన్ సీ) ఆధ్వర్యంలో నౌకాదళ స్థావరంలో ఘనంగా సాంప్రదాయ పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నౌకాదళ కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా పరేడ్ ను సమీక్షించా రు. ఈ పరేడ్ లో ఈఎన్ సీకి చెందిన 500 మందికి పైగా అధికారులు, నౌకాదళ సిబ్బంది పాల్గొన్నారు.పరేడ్ ను ఉద్దేశించి మాట్లాడిన వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పరేడ్?లో పాల్గొన్న సిబ్బంది క్రమశిక్షణ, చురుకుదనం, వృత్తిపరమై న నైపుణ్యాలను ప్రశంసించారు. తూర్పు నౌకా దళ కమాండ్ ఎప్పటికప్పుడు అధిక కార్యాచర ణతో పాటు యుద్ధ సన్నద్ధతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

గత ఏడాది కాలంలో ద్వైపాక్షిక, బహుళజాతి నౌకాదళ విన్యాసాలు, మానవతా సహాయ --విపత్తు సహాయక చర్యల్లో (హెచ్ ఏడీఆర్) ఈఎన్ సీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఇటీవల ఆరు యుద్ధ నౌకలను నౌకాదళంలో చేర్చినట్టు, త్వరలోనే 'తారగిరి', 'అంజాదీప్' నౌకలు కమిషన్ కానున్నాయని వెల్లడించారు. ఇవి నౌకాదళ ఆపరేషనల్ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు.ఫిబ్రవరిలో విశాఖపట్నంలో జరగనున్న అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ, మిలాన్, ఐఓఎన్ ఎస్ చీఫ్స్ కాన్ క్లేవ్ 2026 వంటి కీలక సముద్ర కార్యక్రమాలను ప్రస్తావిస్తూ, ఇవి ప్రధానమంత్రి ప్రతిపాదించిన 'మహాసాగర్' దృష్టిని ప్రపంచానికి చాటుతాయ ని పేర్కొన్నారు. భారత నౌకాదళం ప్రతిష్టను, భారతదేశాన్ని అంతర్జాతీయ వేదికపై గొప్పగా చూపేందుకు ప్రతి ఒక్కరూ ఉత్తమ ప్రతిభను ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.పరేడ్ అనంత రం వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా, హాజరైన నౌకాదళ మాజీ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, ఇతర అతిథులతో కలసి మాట్లాడి అభివాదం చేశారు. ఈ పరేడ్ తూర్పు నౌకాదళ కమాండ్ ఉత్సాహం, సన్నద్ధతకు స్పష్టమైన నిదర్శనంగా నిలిచింది.

## పద్మనాభం మండలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పద్మనాభం,పెన్ పవర్, జనవరి 26 :**పద్మనాభం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో 77వ గణతంత్ర దినో త్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి మండల తహసీల్దార్ కే. ఆనందరావు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశాభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యో గుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో రెవెన్యూ శాఖ ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు.వేడుకల్లో భాగంగా విధి నిర్వహ ణలో ఉత్తమ ప్రతిభ చూపిన 40 మంది వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, సర్వే విభాగ ఉద్యోగులను తహసీల్దార్ కే. ఆనందరావు ప్రశంస పత్రాలతో సత్కరించారు. వారి సేవలను గుర్తించి ఈ అవార్డులు అందజేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కే. రాంబాబు, రెవెన్యూ ఇన్?స్పెక్టర్ డి. శ్యామలతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# కూరగాయల దుకాణాలపైకి దూసుకెళ్లిన కారు, మహిళ మృతి





**చింతపల్లి పెన్ పవర్ జనవరి. 26**

చింతపల్లి మండలం పెంటపాడు, గ్రామ దగ్గరజాతీయ రహదారిపై కూరగాయల దుకాణాలపై కారు దూసుకెళ్లిన ఘటనలో గిరిజన మహిళ ఒకరు మృతి చెందగా, మరో మహిళ తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ ఘటన సోమవారం పెంటపాడు చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, చింతపల్లి నుంచి పెంటపాడు వైపు ఒ్రా39 +ఖ3378 వేగంగా షిఫ్ట్ వాహనం రహదారి పక్కన కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేసుకున్న మహిళలపై దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కొర్ర సుశీల (35) అక్కడికక్కడే మృతి చెందింది. రింతాడ గ్రామానికి చెందిన సాగిన విజయభాస్కర్ ఉపాధ్యాయుడు ఇతను మద్యం మత్తులో ఉన్నట్లు మృతి చెందిన బంధువులు తెలిపారు ఆమెకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. మరో మహిళ పాంగి సావిత్రి (50) తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.

మృతురాలు సుశీలతో పాటు గాయపడిన సావిత్రి గత 6--7 సంవత్సరాలుగా కూరగాయల దుకాణాలు పెట్టుకుని కుటుంబాలనుపోషించుకుంటున్నారని వారి కుటుంబీకులు తెలిపారు. జాతీయ రహదారిపై వాహనాలు అతివేగంగా వెళ్లడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, వెంటనే వేగ నియంత్రణ చర్యలు తీసుకోవాలని తోటి ప్రయాణికులు కోరుతున్నారు.

ఈ ఘటనపై పోలీసులు కారు యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారులకు గణతంత్ర దినోత్సవ ప్రశంసలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 26:**77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వారి కార్యాలయానికి చెందిన అధికారులు, సిబ్బంది ఉత్తమ సేవలకుగాను ప్రశంసించి ధ్రువ పత్రాలు అందచేశారు.

ఈ సందర్భంగా జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. లక్ష్మీ నారాయణ, డివిజనల్ పౌర సంబంధాల అధికారి ఎం. లక్ష్మణా చార్యులు, సీనియర్ అసిస్టెంట్ ఎం. కృష్ణ వేణి, డ్రైవర్ బి. వెంకట రమణలు జిల్లా కలెక్టర్ మేఘా స్వరూప్ ఉత్తమ అధికారి, ఉద్యోగి ప్రశంస పత్రాలను స్వీకరించారు. ప్రభుత్వ కార్యక్రమాల సమాచారాన్ని సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కీలక పాత్ర పోషిస్తున్నదని జిల్లా కలెక్టర్, ఎస్పీ లు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.

# ఘనంగా కాత్రేనిపాడు మాదిగ కొండ ఉత్సవాలు



**ఏలూరు, పెన్ పవర్ జనవరి 26:**ఏలూరు జిల్లా కాత్రేనిపాడు గ్రామంలో నిర్వహించిన మాదిగ కొండ ఉత్సవ్ -- 2026 సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. సామాజిక చైతన్యం, సాంస్కృతిక ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ దళిత రైతు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గుంటగని పేతురు హాజరై ఉత్సవాలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. అదే విధంగా సేవాభావంతో కూడిన ప్రముఖ వైద్యుడు తెన్నేటి జయరాజు పాల్గొని ప్రజల అభినందనలు అందుకున్నారు.

ఈ సందర్భంగా గుంటగని పేతురు మాట్లాడుతూ ముందుగా అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మాదిగ కొండ పండగకు తనను ముఖ్య అతిథిగా ఆహ్వానించిన కార్యక్రమ నిర్వాహకుడు చిట్టిబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా లభించిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్కరూ అభివృద్ధి సాధించాలని, మాదిగ జాతి సమైక్యంగా ఉంటూ సమాజంలో ఉన్నతంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన చిట్టిబాబు, గ్రామ సర్పంచ్?కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ ఉత్సవాల్లో పాల్గొన్న ప్రముఖ వైద్యుడు తెన్నేటి జయరాజు తన సేవా ప్రస్థానంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పేద, బలహీన వర్గాలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా అనేక సంవత్సరాలుగా వైద్య వృత్తిలో అంకితభావంతో సేవలు అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాల ద్వారా అనేక మంది రోగులకు జీవనాధారంగా నిలిచారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ఆరోగ్య సమస్యలపై చైతన్యం తీసుకురావడంలో ఆయన పాత్ర ప్రజల మధ్య విస్తృత ప్రశంసలు పొందుతోంది. ఆరోగ్యమే నిజమైన సంపద అనే భావనతో సమాజాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు.

అనంతరం రిటైర్డ్ ఎస్పీ కె. రాజ శిఖామణి చేతుల మీదుగా గుంటగని పేతురును శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

ఈ కార్యక్రమంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మురహరి శ్రీనివాసులు, ప్రకాశం జిల్లా కొండేపి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాళ్లూరి బాబు రావు, కొండేపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతగుంట్ల సాల్మన్, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ, సైబర్ ప్రివిలేజ్ ఎండి జి. విమల్ కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కృపారావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలు అవ్వండి-ప్రత్తిపాటి నాగరాజు



**తాళ్లపూడి, పెన్ పవర్, జనవరి 26:**చిడిపి దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏఎస్ఓ జోడాల వెంకటేశ్వరావు సహకారంతో రెండు బ్లడ్ పేకెట్స్ వైద్యం నిమిత్తం పోలవరం మండలం పట్టిసీమ గ్రామానికి చెందిన దివ్యాంగుడైన బుల్లిరాజుకు అందజేయడమైనదని ట్రస్ట్ ప్రతినిధి ప్రత్తిపాటి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం రాజమండ్రి పట్టణంలోని జక్కంపూడి రామ్మోహన్ రావు బ్లడ్ బ్యాంక్ నుండి బ్లడ్ తెచ్చి, తాళ్ళపూడి మండలంలోని మంగన్న సర్జికల్ అండ్ వెటర్నిటీ హాస్పిటల్లో వైద్యం చేయించుకుంటున్న బుల్లిరాజుకి అందించడం జరిగిందని తెలిపారు.

బ్లడ్ అవసరమైనటువంటి వారు 9391089381 నంబర్ ను సంప్రదించినట్లయితే వారికి బ్లడ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలియజేశారు.

## ప్రతి ఒక్కరు రాజ్యాంగ విలువలు కాపాడాలి..



**సీతానగరం, పెన్ పవర్, జనవరి 26:**ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను కాపాడాలని మండల తహసిల్దార్ అంకం శీను వాస్ అన్నారు. మండలంలోని పోలీస్ స్టేషన్. గ్రామపంచాయతీల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించు

కొని మండల వ్యాప్తంగా ఉన్న ఆయా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఆయా పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. ప్రధానంగా మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయంలో గణతంత్ర దినోత్సవము ఘనంగా నిర్వహించా

రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తరువాత ఎన్నో ప్రయోజనాలు కలగాయని చెప్పారు. ఎస్సై డి. రామ్ కూమార్ మాట్లాడుతూ దేశస్వాతంత్రం కోసం పూజ్య మహాత్మ గాంధీ నేతఅత్వంలో అహింసా మార్గంలో పయనించి ఈ దేశానికి స్వాతంత్రం తీసుకొని రావడం జరిగిందని కొనియాడారు. ఈ స్వాతంత్రం ఉద్యమంలో మహనీయులతోపాటు అనేక లక్షల మంది ప్రజల త్యాగం ఉన్నదన్నారు. ఈ సందర్భంగా వారంతా జ్ఞాన నిధి విజ్ఞానికేతన్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ వద్ద, పోలిష్ సిబ్బంది ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, తాసిల్దార్ కార్యాలయం వద్ద

డిటి సునీత, ఆర్ ఐ. నవీన్, వీఆర్వోలు నందీశ్వరరావు, గంగరాజు, అఖిల్, భూలక్ష్మి వి ఎల్ ఓ, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# రంపచోడవరంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



జెండా ఆవిష్కరణ చేసిన జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ జనవరి 26:**దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు చేసిన త్యాగాల ఫలితంగానే మనకు స్వేచ్ఛ లభించిందని, రాజ్యాంగం కల్పించిన హక్కులతో దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు బాధ్యతగా కృషి చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ పేర్కొన్నారు.

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రంపచోడవరం జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ మార్చ్?పాస్ట్?ను స్వీకరించి, ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం లభించగా, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిందని గుర్తు చేశారు. రాజ్యాంగం ద్వారా ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించడమే కాకుండా బడుగు, బలహీన వర్గాలు, గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక నిబంధనలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

పోలవరం జిల్లాలో గిరిజన రైతులకు విత్తనాల పంపిణీ, ఉద్యానవన పంటల అభివృద్ధి, వ్యవసాయ యాంత్రికరణ, పశు సంవర్ధక, వైద్య, విద్య, త్రాగునీరు, గృహనిర్మాణం, విద్యుత్, ఉపాధి హామీ, మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక సాధికారత వంటి పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్నట్లు వివరించారు.

వేడుకల్లో వివిధ శాఖల సకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, స్వాతంత్ర్య సమరయోధుల వారసులను సన్మానించారు. అలాగే ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంస పత్రాలు, పోలీస్ శాఖ సిబ్బందికి మెడల్స్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, ఏఎస్పీ పంకాజ్ కుమార్ మీనా, డీఎఫ్ఓ శివకుమార్ గంగల్, ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ ,మాజీ ఎమ్మెల్యేలు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నంబాబూ రమేష్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# ఈనెల 28న రామకృష్ణ మఠం సర్వాధ్యక్షులు గౌతమానందజీ రాక

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 26:**శ్రీ రామకృష్ణ మఠం – రామకృష్ణ మిషన్ సర్వాధ్యక్షులు పరమ పూజ్య శ్రీమత్ స్వామి గౌతమానందజీ మహరాజ్ ఈ నెల 28 న రాజమహేంద్రవరం విచ్చేస్తున్నారు. నాలుగు దశాబ్దాల తర్వాత రామకృష్ణ మఠం సర్వాధ్యక్షులు గోదావరి జిల్లాలకు విచ్చేస్తున్న సందర్భంగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. రాజమండ్రి శ్రీ రామకృష్ణ మఠం అధ్యక్షుడు, మిషన్ కార్యదర్శి శ్రీ స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్ ఆధ్వర్యాన స్వాగత సన్నాహాలు జరుగుతున్నాయి. గౌతమానందజీ మహారాజ్ 28 వ తేదీ మధ్యాహ్నం పన్నెండు గంటలకు విశాఖపట్నం నుంచి రాజమండ్రి చేరుకుంటారు. 29 తేదీ ఉదయం పది గంటలకు వేట్లపాలెంలో శ్రీ రామకృష్ణ ధ్యాన మందిరం రజతోత్సవాలను ప్రారంభిస్తారు. రాజమండ్రి రామకృష్ణ మఠంలో ఈ నెల 30వ తేది ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం వరకు భక్తులకు మంత్ర దీక్ష అనుగ్రహిస్తారు. అదే రోజు సాయంత్రం అనుగ్రహ భాషణం ఉంటుంది. రాజమండ్రిలో బస చేసే మూడు రోజులు ప్రతి సాయంత్రం పరమ పూజ్య స్వామీజీ దర్శనాలు భక్తులకు లభిస్తాయి.



# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రపరచిన మాజీ ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 26:**గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ని కూటమి ప్రభుత్వం విస్మరించిందని వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మాజీ ఎంపీ మార్గాని భరత్ విమర్శించారు. క్వారీ సెంటర్ వద్ద గల డాక్టర్ అంబేద్కర్ విగ్రహం , పార్లమెంట్ నమూనా ను జగనన్న ప్రభుత్వ హయాంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించామన్నారు . ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో కనీసం శుభ్రపరచకుండా ఆ మహనీయుని అవమాన పరుస్తోందన్నారు.

తూర్పు గోదావరి జిల్లా అధికార యంత్రాంగం అంతా రాజమండ్రి లో నివాసం ఉంటారని , 6 గురు ప్రజాప్రతినిధులు కూటమి ప్రభుత్వం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు .కనీసం ఏ ఒక్కరికి బాధ్యత లేకుండా ముఖ్య కట్టడాన్ని కనీస సౌకర్యాలు కూడా లేకుండా ఎండకు వానకి వదిలేశారని మట్టి కొట్టుకుని శు భ్రంలేకుండా దయనీయ పరిస్తితిలో వదిలేశారని విమర్శించారు అధికార యంత్రాంగానికి ఎంత నిర్లక్ష్యమో అర్థం అవుతుందన్నారు. గణతంత్ర దినోత్సవం నాడు వైసీపీ శ్రేణులు భరత్ నేతృత్వంలో నీటి ట్యాంకర్ తీసుకుని వచ్చి డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పార్లమెంట్ నమూనా కట్టడాన్ని శుభ్రం చేసి రాజ్యాంగం పట్ల గౌరవాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో సిటీ పార్టీ నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజల ఆరోగ్యంతో ఆడుకోవద్దు..

- ★ నాణ్యమైన ఆహారాన్ని అందించాలని హోటల్ నిర్వాహకులకు పిలుపు.
- ★ ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకట రత్నం కీలక సూచనలు




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 26.**తాడేపల్లిగూడెం హోటల్స్, ఫుడ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పైబోయిన రఘు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకట రత్నం పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ హోటళ్లలో పాటించాల్సిన ఆహార భద్రతా నిబంధనలపై విస్తృతంగా వివరించారు. హోటళ్లలో జరిగే అశుభ్రత, కిచెన్ రూమ్స్ లో పరిశుభ్ర వాతావరణం లేకపోవడం వల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని హెచ్చరించారు. ముఖ్యంగా ఆహారంలో వాడే టెస్టింగ్ సాల్ట్, కృత్రిమ రంగులు శరీరానికి హానికరమని కేన్సర్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అలాగే ప్లాస్టిక్ కవర్లలో వేడి పదార్థాలను వాడటం వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఫుడ్?లో అనవసర కెమికల్స్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని సూచించారు.

కొత్త ఫుడ్ సేఫ్టీ చట్టాలపై హోటల్ యజమానులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. నిబంధనలు పాటించని హోటళ్లపై కఠిన చర్యలు తప్పవని వెంకట రత్నం స్పష్టం చేశారు. ఈ అవగాహన సదస్సు ద్వారా హోటల్ నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించి, ప్రజలకు నాణ్యమైన మరియు సురక్షితమైన ఆహారం అందించాలని కోరారు. అలాగే ఫుడ్ లైసెన్స్ లేని వారికి 20వేలు జరిమానా విధిస్తాము అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు, పట్టణ అధ్యక్షులు పవన్ మెస్ శ్రీను కార్యదర్శి అసోసియేషన్ సభ్యులు, పట్టణ హోటల్స్, బేకరీ, స్వీట్స్ షాప్స్, పాల్గొన్నారు